honeybee.org

సంపుటి 5 సంచిక 3 నవంబర్ - డిశంబర్ 2016

# పల్లెసృజన

www.pallesrujana.org


గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక







# 'దురదగొండి' సహాయం చేస్తుందా....
# అపకారం చేస్తుందా?



ఒకానొక ప్రదేశంలో 'దురదగొండి' మొక్క పెరుగుతుంటుంది. అది తనను ఎవరూ ఇష్టపడరని చాలా విచారంగా ఉండేది. ఒకరోజు అందమైన సీతాకోక చిలుక దాని ఆకులపై వాలి "నువ్వెందుకింత నిశ్శబ్దంగా, విచారంగా ఉన్నావు?" అని అడిగింది. దానికి దురదగొండి మొక్క "నేనంటే ఎవరికీ ఇష్టం లేదు, నేనందరికీ ఇబ్బంది కలుగజేస్తాను. కానీ నేనేం చేయను అది నా నైజం" అన్నది. "మరి నువ్వు నాకేం ఇబ్బంది చేయటం లేదే?" అని సీతాకోక చిలుక కాసేపు ఆలోచించి, "నువ్వు నాకొక చిన్న సహాయం చేసి పెడతావా? చలికాలంలో నా గుడ్లని సురక్షితంగా కాపాడతావా?" అన్నది. ఇంతవరకు ఎవ్వరూ దురదగొండి సహాయం అడిగిన వారే లేరు, అందుకని పరమానందంగా ఒప్పుకుంది. "దానికేం భాగ్యం నాకెంతో గర్వంగా కూడా ఉంది" అని అంది. తర్వాత మంచులో, తుఫాన్లలో సీతాకోక చిలుక గుడ్లని తన ఆకుల మాటున వెచ్చగా కాపాడింది దురదగొండి మొక్క. ఎవ్వరినీ ఆ దరిదాపులకు కూడా రానివ్వలేదు. వసంతం వచ్చింది, వాతావరణం వెచ్చగా మారింది. గుడ్లు పగిలి గొంగళి పురుగులు బైటకి వచ్చాయి. తర్వాత అవి గూళ్ళుగా మారి మధ్య ఎండాకాలంలో చక్కని అందమైన సీతాకోక చిలుకలుగా మారిపోయాయి. "చాలా చాలా ధన్యవాదాలు. నా దృష్టిలో నీ ఆకులు ప్రపంచంలోనే బలమైనవి, సురక్షితమైనవి" అన్నది సీతాకోక చిలుక.

బలహీనమైన వాళ్ళు బలవంతులు కాగలరా? మనకి అందంగా, సులభంగా ఉపయోగపడే వాటినే మనం ఆదరించాలా? ఒక మొక్క ఉపయోగ పడితేనే మనం దానిని సంరక్షించాలా? భవిష్యత్తులో దాని ఉపయోగం గురించి ఏదైనా శాస్త్రవేత్త కనుగొనకపోతాడా? ప్రతి మొక్కకి ప్రకృతిలో ఒక పాత్ర, స్థానం లేవా? ఈ విధంగా చూస్తే ఏ మొక్కయినా, ఎప్పుడైనా కలుపు మొక్క అవుతుందా?

- హనీబీ 12 (3) - 2001

సంపుటి-5 సంచిక - 3

నవంబర్-డిశంబర్ 2016

# పల్లెసృజన

## ఈ సంచికలో...


- 'పల్లెసృజన' 50 సంచికల సింహావలోకనం - 3
- అమ్మకానికి సిద్ధంగా వున్న ఇన్నోవేషన్లు - 7
- చిన్న (వారి) ఆలోచనలను ఎందుకు వ్యాపింపజేయలేము? - 11
- 35వ జాతీయ శోధయాత్ర - 18
- నిజమైన 'రైతునేస్తం' సయ్యద్ సుభాని - 23
- ఇతర రాష్ట్రాల పల్లెకబుర్లు - 26
- ప్రకృతి వైద్యం - సాంప్రదాయ వైద్యం - 29


కవర్ లోపలి పేజీల్లో ....

'దురదగొండి' సహాయం చేస్తుందా....

**అపకారం చేస్తుందా?**

హనీబీ కథ,

రైతుల కోసం రైతులు తయారు చేసిన సేంద్రియ పురుగు మందులు

మధ్య పేజీలో :

'ఇగ్నైట్-2016' లో బహుమతి పొందిన చిన్నారుల ఆలోచనలు

ప్రతి పేజీలో అబ్దుల్ కలాం గారి సూక్తులు

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
బ్రిగేడియర్
పోగుల గణేశం (రిటైర్డ్)

సంపాదకులు :
జమ్ములమడక శశిమోహన్

ఉప సంపాదకులు :
పల్లె వీర రాఘవ రెడ్డి

సలహాదారులు :
డా. కె.ఎల్. రావు
ప్రొ. అనిల్ గుప్త
డా. గీర్వాణి
శ్రీ పి. చంద్రకాంత్ శర్మ
జాగర్లమూడి దుర్గాప్రసాద్
శ్రీమతి అరుణ గణేశం
శ్రీ జమ్ములమడక శ్రీకర్

కార్టూన్లు :
వెంకట్ సిద్ధు

ఎడిటోరియల్ అడ్రస్ :
పల్లెసృజన, 102,
వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్.
పిన్- 500 094.

ఫోన్ :
040-27111959
98660 01678

E-mail :
president@pallesrujana.org

Visit at :
www.pallesrujana.org

డి.టి.పి. & డిజైనింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
81257 99904
E-mail :
narendragrafixhyd@gmail.com

## HoneyBee Regional Collaborators & Publications

**Honey Bee C/o Prof. Anil Gupta**
Indian Institute of Management
Vastrapur, Ahmedabad - 380 015.
Gujarat, India. Ph.: 91-79-26324927, Fax : 91-79-26307341
E-mail : honeybee@sristi.org. http://www.sristi.org

**Aama Akha Pakha (Oriya)**
**Dr. Balaram Sahu,**
3R BP 5/2, BP Colony, Unit-8,
Bhubaneswar-751 012.Orissa.
E-mail : balaram_sahu@hotmail.com

**Hittalagida (Kannada)**
**Dr. T.N. Prakash**
Department of Agricultural Economics,
University of Agricultural Economics,
GKVK, Bangalore-560 065.
E-mail : prakashtnk@yahoo.com

**Num Vali Velanmai (Tamil)**
**P. Vivekanandan,**
SEVA, 45, T.P.M.Nagar,
Virattipathu, Madurai - 625 010.
Tamil Nadu, India.
Phone: 0452 - 238 09 43(O), 0452- 238 36 19 ®
e-mail: vivekseva@gmail.com

**Loksarvani (Gujarati) and**
**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P.O. Box No. 1550.
Ambawadi, Ahmedabad - 380 015.
E-mail : loksarvani@sristi.org
sujhbujh@sristi.org

**Ini Karshakan Samsarikkatte**
**(Malayalam)**
**James T J,**
Peemade Development Society,
Peermade, Idukki-685 531, Kerala.
E-mail : pedes@md2.vsnl.net.in

Printed, Published and Owned by **Brig. Pogula Ganesham,** Chief Editor, Published from 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad-500 094, A.P. Ph.: 040-27118555, Mobile : 098660 01678 and Printed at **M/s Narendra Graphics,** 1-5-1055/2/14, Flat No. 102, B. Block, Silver Springs Residency, Saibaba Nagar, Old Alwal, Secunderabad - 500 010. Ph.: 81257 99904, Editor Sri **J. Sesimohan.**

## వ్యవసాయ వృత్తి అథమ స్థానంలో ఎందుకు?

21వ చిన్న శోధయాత్ర గుంటూరు జిల్లా రేపల్లె ప్రాంతంలో డిశంబర్ 9–11 తేదీలలో జరిగింది. ఎన్నో అద్భుత అనుభవాల మధ్య ప్రభాకర్ అనే యువ రైతు యాత్రీకులతో పంచుకున్న భావాలు అందరినీ ఆలోచింపజేశాయి. 36 మంది యాత్రీకులు నడుస్తూ, వెలటూరు అవతల పొలాల్లో వరిగడ్డిని మోపులుగా కడుతున్న ఒక యువ రైతు వద్దకు వెళ్ళారు. ఆయన ఎండిన అరటి ఆకులతో గడ్డి మోపులు కడుతున్నారు. వృత్తాకార ఆర్థిక విధానం (సర్క్యులర్ ఎకానమీ)కి ఇది మంచి ఉదాహరణ. చెట్లు విసర్జించిన ఆకులను మరో ఉపయోగానికి వాడటం దీనిలో వున్న ప్రత్యేకత. ముఖ్యంగా గ్రామాల్లో వృథాలను తిరిగి వాడుతారు. పట్టణ వాసుల్లాగా వృథాను ఉత్పత్తి చేయరు. గ్రామస్తులకు ఇది ఒక చిన్న విషయమే అయినా, యాత్రీకులకు ఇది మంచి జ్ఞానం. ఏ బాదరబందీ లేకుండా, ఏ పెట్టుబడి లేకుండా, ఏ టెక్నాలజీ అవసరం లేకుండా ప్రకృతిలోని వృథాలను తిరిగి వాడటం ఆర్థిక వ్యవస్థకు, వాతావరణ సుస్థిరతకు ఎంతగానో తోడ్పతుతుంది. ఇలాంటి ఉదాహరణను మన యువకులకు, పిల్లలకు చూపించడం, చెప్పడం ముఖ్యం. మనసులో నాటుకునే ఉదాహరణలు మనుష్యులను శాశ్వతంగా మారుస్తాయి కదా!

అయితే ప్రభాకర్ యాత్రీకులతో ఒక మాటన్నారు "ఏది ఏమైనా రైతు  మీ దృష్టిలో క్రింది స్థాయివారే కదా"! నవ్వుతూ అన్నా, యాత్రీకులకు ప్రభాకర్ మాటలు గుండె లోతుల్లోంచి వచ్చాయన్న సత్యం అర్థమైంది. ఒక్క నిమిషం అంతా నిశ్శబ్దం.... ఆయన అన్న మాటను తిరస్కరించే అవకాశం లేదు. ఎందుకంటే అది పరమ సత్యం. మనమంతా రోజూ చేస్తున్నదే.... " రైతన్న", "అన్నదాత" లాంటి విశేషణాలు రైతుకోసం వాడినా, రైతు వృత్తిని మాత్రం మన సమాజం పూర్తిగా అథమ స్థానంలోనే పరిగణిస్తోంది. పట్టణాల్లోనే కాదు, గ్రామాల ప్రజలు కూడా అంతే. మార్గదర్శకులు కావాల్సిన పట్టణ ప్రజలు, విద్యావంతులు, పాత్రికేయులు, రాజకీయ నాయకులు, అధికారులు, వ్యవసాయం చేసేవారికి ఉత్తమ విలువను ఆపాదించకపోతే, పామరులైన గ్రామస్తులు అదే సత్యమని భావిస్తున్నారు. రైతులు తమ సంతానాన్ని ఆ అథమ స్థాయిలో చూడటం ఇష్టం లేక వారిని చదివించి ఉద్యోగాలు చేసుకోవాలని తహతహలాడుతున్నారు. మన సమాజం మనుష్యుల మనసుల్లో సృష్టించిన ఈ భావం "వ్యవసాయం అథమం" మన దేశానికి ప్రమాదంగా పరిగణించనుంది. కాస్త ఆలోచించండి.

గత పది సంవత్సరాల్లో వ్యవసాయ రంగంలో పనిచేసే వారి సంఖ్య మన జనాభాలో 62% నుండి 50% వరకు పడిపోయింది. ఈ పతనం వచ్చే దశాబ్దంలో ఎక్కువగా ఉండవచ్చని విశ్లేషకుల అంచనా. 12 శాతం జనాభా అంటే 14.5 కోట్ల జనం. వీరంతా వ్యవసాయ రంగం నుండి నిష్క్రమిస్తే మన ఆహార భద్రతకు ఎంత హాని జరుగుతుందో ఊహించాలి.  ఆధునీకరణ, యాంత్రిక వ్యవసాయం ఈ లోటును తీరుస్తాయన్న ఒక బలమైన భావం మన పరిపాలకులలో ఉంది. మా ఉద్దేశ్యంలో ఇది సత్యానికి దూరం. వ్యవసాయం పంచ భూతాలతో కూడుకున్నది. వాటిని అర్థం చేసుకుని మారుతున్న వాతావరణ పరిస్థితులలో సమన్వయంతో పంటలు పండించాలంటే మనుష్యులకే సాధ్యం. యంత్రాలు తోడు చేయగలనే కానీ, సహజమైన మనషులకు బదులుగా పనిచేయలేవు. యాంత్రీకరణ ఖర్చుతో కూడుకున్నది. వీటికి కావలసిన డీజిల్, పెట్రోల్, విద్యుత్తు దేశంపై అత్యంత భారాన్ని కల్పిస్తుంది. ఈ విషయాన్ని కూలంకషంగా చర్చిస్తేగాని మనదేశానికి సరియైన పరిష్కారం లభించదు. అంతే కాకుండా వ్యవసాయం విడిచి ఉద్యోగాలకై వచ్చిన రైతులకు ఉద్యోగ భద్రత మన సమాజం ఇవ్వగలదా?



ఈ సమస్యలన్నింటికి పరిష్కారం ఒకటే.... రైతు వృత్తికి ఉన్నత స్థాయిని సమాజ దృష్టిలో కల్పించాలి. రైతు ఉత్సవాలు స్కూల్లో, కళాశాలల్లో, పరిశ్రమల్లో, రైతులకు ఆహ్వానాలు, గ్రామాల పర్యటన, మనం మాట్లాడే విధానం, రైతు స్థాయిని పెంచగలదు. 'పల్లెసృజన' ఉద్దేశ్యంలో ఇంతకంటే మంచి పరిష్కారం ప్రనాకర్ అడిగిన ప్రశ్నకు లేదు. ఇదొక ఉద్యమంలా సమాజమంతా మనసారా పాటించాలి.

"రైతులు మనం లేకున్నా బ్రతక గలరు
వారు లేకుండా మనం బ్రతకలేము"

ఈ నిజాన్ని మనమంతా అంతర్గతం చేసుకోవాలి.

భవదీయ

బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం

**కష్టాలు నిన్నుసాధించటానికి రాలేదు.... నీ శక్తి సామర్థ్యాలను బయటకు  తీసి నిన్ను నీవునిరూపించుకునేందుకే వచ్చాయి...**




# 'పల్లెసృజన' 50 సంచికల సింహావలోకనం

- వీర రాఘవ రెడ్డి, ఉప సంపాదకులు

గత 50 సంచికలలో 'పల్లెసృజన' అందించిన జ్ఞానాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకోవాలని, ఇంతవరకు ప్రచురించిన అంశాలను సూక్ష్మంగా ఇక్కడ పొందు పరుస్తున్నాము. పాఠకులు గమనించి, అవసరమైన పత్రికలను పల్లెసృజన కార్యాలయం నుండి పొందవచ్చు.

-ఎడిటర్

**ఏప్రిల్ - జూన్ 2009:**

**ప్రతిభకు గుర్తింపు అవసరం :**

కరీంనగర్ జిల్లాకు చెందిన జమీలుల్లా ఓ అద్భుతమైన పనితనాన్ని వంటపట్టించుకున్నాడు. రైల్వే స్టేషన్ ప్రక్కనే చిన్న బంకుతో జీవనాధారం సాగిస్తున్న జమీలుల్లా రైలు ఇంజన్‌ను నిశితంగా గమనించి ఒక నడిచే చిన్న రైలు ఇంజన్ మాడల్‌ను తయారు చేశాడు. ఈ వర్కింగ్ మాడల్‌ను చూసిన రైల్వే శాఖ ఉన్నతాధికారులు కూడా అద్భుతమని కితాబునిచ్చారు. ఆయన మాడల్‌ను ఢిల్లీలోని రైల్వే మ్యూజియంలో ప్రదర్శించారు.

**జులై - సెప్టెంబర్ 2009:**

**ఎన్.ఐ.ఎఫ్. 5వ జాతీయ పురస్కారాలు :**

మన తెలుగు ఇన్నోవేటర్ చింతకింది మల్లేశం తాను 'లక్ష్మి ఆసు యంత్రం' కనిపెట్టినందుకు నాటి భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతులమీదుగా మొదటి బహుమతిని అందుకున్నారు. మన తెలుగు ఇన్నోవేటర్లకు మొట్టమొదటి సారిగా ప్రథమ బహుమతి లభించటం పల్లెసృజనకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించింది.

**అక్టోబర్ - డిసెంబర్ 2009:**

**కరెంటుతో పనిలేకుండా పొలానికి నీరు అందిస్తున్న రాజలింగయ్య :**

కరీంనగర్ జిల్లాకు చెందిన రాజలింగయ్య తన పొలం సమీపంలోని ఒక వాగు నుంచి నీటిని పారించుకున్న వైనం ఎంతోమంది రైతులను ఆశ్చర్యానికి గురి చేసింది. పారే నీటితోనే పంపుసెట్ తిరిగేలా ఒక సిస్టం తయారు చేసి ఆ పంపింగ్ ద్వారా తన పొలానికి నీరు పారించుకుంటున్నాడు.

**కేవలం 5 నిమిషాల్లో హెక్టార్ పొలానికి పురుగుమందు పిచికారి :**

గుంటూరు జిల్లాకు చెందిన సయ్యద్ సుభాని సోదరులు రూపొందించిన ఈ ట్రాక్టర్ అనుసంధాన 'బూమ్ స్ప్రేయర్' ద్వారా కేవలం 5 నిమిషాల్లో హెక్టారు పొలానికి పురుగుమందు పిచికారి చేయవచ్చు. సుభాని సోదరులు

**వర్షం వచ్చినపుడు పక్షులన్నీ నీడను వెతుక్కుంటాయి కానీ గద్దలు వర్షానికి తడవకుండా మేఘాల పైనుంచి ప్రయాణిస్తాయి.**

రూపొందించిన ఈ స్ప్రేయర్‌ను 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు' గుర్తించి సర్టిఫికెట్‌ను అందజేసింది.

**పల్లెప్రజలకు లాభమే లక్ష్యంగా పవన్ ప్రయోగాలు :**

చిత్తూరు జిల్లాకు చెందిన పవన్ తన వినూత్న ప్రయోగాల ద్వారా గ్రామీణ ప్రజలు, రైతాంగానికి ఆర్థికంగా వెసులుబాటు అయ్యేలా తన ఇన్నోవేషన్లను రూపొందిస్తున్నాడు. రిమోట్ స్టార్టర్, స్విచ్ ఆఫ్ చేయవలసిన అవసరం లేకుండా వాటంతట అవే ఆరిపోయేలా వీధిలైట్లు లాంటి ఎన్నో ప్రయోగాలను చేశాడు.

**జనవరి - మార్చి 2010:**

**ఎన్.ఐ.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవం :**

ఎన్.ఐ.ఎఫ్., హనీబీ అనుబంధంగా ఏర్పడిన 'పల్లెసృజన' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'ఎన్.ఐ.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవం' విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి ఇన్నోవేటర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

**సహజ ఎరువులు – కషాయాలు :**

సహజ ఎరువులు – కషాయాలు ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుని రైతాంగం సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్న సంకల్పంతో అన్ని రకాల సేంద్రియ పురుగు మందులు, ఎరువులు, కషాయాలు ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయాలను సవివరంగా తెలియజేసింది. జట్టు సంస్థ సహకారంతో అందించిన ఈ వివరాలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగ పడ్డాయి.



**ఏప్రిల్ - జూన్ 2010:**

**స్వశక్తితో పైకి వచ్చిన బొమ్మగాని మల్లేశ్ :**

తన తల్లి ఆవేదన నుంచి ఇన్నోవేటర్‌గా మారిన బొమ్మగాని మల్లేష్ ఆమె కోసం తయారు చేసిన కరెంటు లైట్లు, ఫ్యాన్ రిమోట్‌ల తయారీనే తన జీవనాధారంగా చేసుకుని, సోలార్ ఫ్యాన్ లాంటి ఎన్నో ఇన్నోవేషన్‌లను తయారు చేసి వీటినే తన జీవనాధారంగా చేసుకున్నాడు.

**గుర్రపు డెక్క సమస్యనుంచి చెరువులకు విముక్తి కలిగిస్తున్న గోదాసు నర్సింహ :**

చెరువులు, కుంటలను పట్టి పీడిస్తున్న 'గుర్రపు డెక్క' నిర్మూలన సమస్యకు సులువైన మార్గం కనుగొన్నాడు. నల్గొండ జిల్లాకు చెందిన గోదాసు నర్సింహ. చెరువులోని గుర్రపు డెక్కను తక్కువ ఖర్చుతో వెలికి తీసి దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి తీసివేయటం ద్వారా చెరువులు ఆహ్లాదకరంగా మారుతున్నాయి. ఈమధ్యనే ఇతను 'సృష్టి' సంస్థ ద్వారా విశిష్ఠ సన్మానం కూడా పొందాడు.

**జులై-ఆగస్టు 2010:**

**సన్న మధ్యకారు రైతులకు వరం మస్తాన్‌వలి మినీ ట్రాక్టర్ :**

గుంటూరు జిల్లాకు చెందిన మస్తాన్ వలీ 31 అంగుళాల వెడల్పు, 50 అగుళాల పొడవుతో ఒక మినీ ట్రాక్టరును తయారు చేశాడు. దీని ద్వారా ప్రత్తి, మిరప లాంటి పంటలలో అంతర సేద్యం కూడా చేసుకోవచ్చు.

**సైకిల్‌కు యంత్రాన్ని అమర్చిన వెంకటేశ్వర్లు :**

హైదరాబాద్‌లోని ఓ పేద వాడకు చెందిన వెంకటేశ్వర్లు తన రోజువారి పనులకోసం ఎల్లప్పుడూ సైకిల్‌పై తిరగాల్సి రావటం తప్పనిసరి. కానీ సైకిల్ తొక్కాలంటే భారంగా వుండటంతో దానికి ఓ చిన్న మోటార్‌ను అమర్చి తన సైకిల్‌నే మోటార్ సైకిల్‌గా మార్చుకుని తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు.

**సెప్టెంబర్-అక్టోబర్ 2010:**

**సంపూర్ణ సేంద్రియ గ్రామం 'ఎనబావి' :**

ఆ గ్రామాన్ని సందర్శించే ఎవరికైనా 'రసాయన రహిత గ్రామం' అన్న స్వాగత తోరణాలను చూస్తే ఆనందం వేయక మానదు. ఎందుకంటే ప్రస్తుతం మితిమీరిన

**నేను గెలవాలి అని గట్టిగా నిర్ధారించుకుంటే ఎప్పటికీ ఓడిపోవు.**



కాలుష్యం, తినటానికి ఆలోచించే పంట దిగుబడుల మధ్య ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే గ్రామాన్ని చూస్తే ఎవరికైనా ఇటువంటి అభిప్రాయమే కనిపిస్తుంది. ఈ గ్రామానికి చెందిన కథనం ఎంతోమందిని ఆకట్టుకుంది.

**గ్యాస్ ఆధారిత బేకరీ ఓవెన్ :**

రాజమండ్రికి చెందిన చిడిపి నాగభూషణం బేకరీ లో జీవనాధారం కోస్తూ పని చేస్తూ బేకరీ పదార్థాలు తయారు చేసే ఓవెన్ వల్ల జరుగుతున్న నష్టాలు, ఖర్చులను అధిగమించేందుకు తన ఆలోచనతో 'గ్యాస్ ఆధారిత బేకరీ ఓవెన్'ను తయారు చేసి ఎన్నో బేకరీలు దీన్ని వాడేలా చేశాడు.

**మార్చి-ఏప్రిల్ 2011 :**

**గణతంత్ర దినోత్సవ సైకిల్ రైడ్ – 2011 :**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఎన్.ఐ.ఎఫ్. దేశంలోని అన్ని రాష్ట్రాలనుండి వెలుగులోకి తెచ్చిన సైకిల్ ఆధారిత ఇన్నోవేషన్లను ప్రదర్శించగా గవర్నర్‌తో పాటు అందరు అధికార, అనధికారుల ప్రశంసలను అందుకున్నాయి.

**మే-జూన్ 2011 :**

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆవిర్భావ దినోత్సవం :**

రాష్ట్రంలో 'పల్లెసృజన' ఆధ్వర్యంలో రెండవ సారి జరిగిన ఎన్.ఐ.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి ఎంతోమంది ఇన్నోవేటర్లు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. పల్లెసృజన బృందం భవిష్యత్ కార్యక్రమాలను నిర్ణయించుకుంది.

**జులై-ఆగస్టు 2011 :**

**పట్టువదలని ఇన్నోవేటర్ భూమయ్యాచారి ఆత్మకథ :**

గాలిమర, ముక్కుకు ఫిల్టర్, గదిలోని గాలిని శుభ్రపరిచే పరికరం లాంటి ఎన్నో ఇన్నోవేషన్లను రూపొందించిన భూమయ్యచారి ఆత్మకథ ఎందరో ఇన్నోవేటర్లను స్ఫూర్తిగా నిలిచింది.

**ఔత్సాహిక పారిశ్రామికవేత్త శ్రీదేవి :**

తనకున్న వంటింటి పరిజ్ఞానంతో చిన్నారులకు పౌష్టికారం సాంప్రదాయంగా తయారు చేసి, తానే స్వయంగా మార్కెటింగ్ చేసుకుంటున్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్త నిజామాబాద్‌కు చెందిన టి. శ్రీదేవి. మహిళా ఇన్నోవేటర్ శ్రీదేవి జీవన గమనం గురించిన విశ్లేషణాత్మక వ్యాసం.

**సెప్టెంబర్-అక్టోబర్ 2011 :**

**ప్రత్తి విత్తనాలను నారుపోసి నాటిన ఆదర్శ రైతు :**

వరంగల్ జిల్లాకు చెందిన కంచెర్ల రామిరెడ్డి అనే రైతు వినూత్న పద్ధతిలో ప్రత్తి విత్తనాలను నారుగా పోసి తన పొలంలో నాటడం ద్వారా పంట అంతా ఒకే రకంగా పెరిగి మంచి దిగుబడిని సాధించి రైతాంగానికి ఒక కొత్త పద్ధతిని తెలియజేశాడు.

**కట్టా రామకృష్ణ సరికొత్త వ్యవసాయం :**

ప్రకాశం జిల్లాకు చెందిన కట్టా రామకృష్ణయ్య పర్యావరణ పరిరక్షణతో పాటు తక్కువ ఖర్చులో అధిక దిగుబడిని సాధించే దిశగా తన వ్యవసాయాన్ని చేసుకుంటూ ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

**తడి ఆరని వరి పొలాల్లో సులువుగా మొక్కజొన్నలు విత్తే యంత్రం :**

గుంటూరు జిల్లాకు చెందిన తొండపి గురవయ్య 65 సంవత్సరాల రైతు. తనకున్న ఆలోచనలు, తన వ్యవసాయ అనుభవంతో వరి పొలాల్లో పంట కోసిన వెంటనే అదే తడిలో ఎటువంటి సేద్యం చేయకుండా మొక్కజొన్న విత్తుకోవడం ద్వారా తక్కువ పనితో ఎక్కువ ఆదాయాన్ని పొందేలా ఒకేసారి 5 రకాల పనులను చేసే ఒక గొర్రును రూపొందించి జాతీయ స్థాయిలో పేరు గడించాడు. ●

**మనిషికి జీవితంలో కష్టాలు కూడా ఉండాలి. ఎందుకంటే ఆ సమయంలోనే సుఖాలను గురించి ఆలోచిస్తాడు.**

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయం ప్రతిపత్తిగల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము

## జాతీయ 10వ ద్వైవార్షిక పోటీలు

### పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.), 10వ ద్వైవార్షిక పోటీలకై మనదేశం నలుమూలల్లో పునాది స్థాయిలో దాగివున్న సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలను మరియు సంప్రదాయ విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చేందుకు ఎన్.ఐ.ఎఫ్. కృషి చేస్తోంది. కర్షకులు, కార్మికులు, జాలరివారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, మురికి వాడలలో నివసించువారు, మహిళలు, విద్యార్థులు మరియు సమాజంలోని ఎవరైనను ఈ పోటీలో పాల్గొనవచ్చును. మీయొక్క ఆవిష్కరణలు వ్యవసాయము (పనిముట్లు, యంత్రములు, క్రొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలగునవి), గృహోపకరణాలు, రవాణా, ఎనర్జి (శక్తి) ఉత్పత్తి/పరిరక్షణ, పనిభారం తగ్గించటం, మూలికా వైద్యము (మానవ మరియు జంతు సంబంధమైన) మొదలగువాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని ఎక్కువ కాలం మనగలిగి పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆవిష్కరణలు మీ సొంత సృజనతో ఎటువంటి సాంకేతిక మద్దతు, పర్యవేక్షణ లేకుండా సహాయం/గుర్తింపు పొందనివై ఉండాలి. మహిళలు మరియు వికలాంగుల యొక్క ఆవిష్కరణలు/ సంప్రదాయ విజ్ఞానానికి ప్రత్యేక బహుమతులు ఇవ్వబడతాయి. చిన్నపిల్లలను (స్కూల్‌కి వెళ్ళేవారు మరియు వెళ్ళనివారు) వారియొక్క సొంత ఆలోచనలను (Original Ideas) పంపమని ప్రోత్సహిస్తున్నాము. సాంకేతిక ఆవిష్కరణలకు సంబంధించిన నమూనాలు (Prototypes), అభివృద్ధి చేయని సృజనాత్మక ఆలోచనలను (Creative ideas) కూడా ఆహ్వానిస్తున్నాము.

వివిధ కేటగిరీలలో బహుమతి ఒక్కటికి రూ. 10,000 నుండి రూ. 7,50,000 వరకు ఉంటుంది. జీవిత కాలపు, జాతీయ మొదటి, రెండవ, మూడవ పురస్కారాలు పొందిన వారికి బహుమతి మొత్తంలో కొంత భాగాన్ని ఉపకార వేతనము (Fellowship) రూపములో (జీవిత కాలపు పురస్కారం పొందిన వారికి 5 సంవత్సరాలు, జాతీయ మొదటి, రెండవ, మూడవ పురస్కారాలు పొందినవారికి వరుసగా 3 సంవత్సరాలు, 2 సంవత్సరాలు, 1 సంవత్సరము) ఇస్తారు. మొత్తము బహుమతిలో పదిహేను శాతం (15%)ను ఆవిష్కరణకర్త(లు) వారి సమాజ సంక్షేమానికి మరియు ప్రకృతికిసంబంధించిన కార్యక్రమాలలో వినియోగించవలసి ఉంటుంది.

పునాది స్థాయిలో ఆవిష్కరణలను మరియు సంప్రదాయ విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులకు, సంస్థలకు విలేఖరులకు మరియు ప్రజల యొక్క విజ్ఞానానికి/సృజనాత్మకతకు విలువను జోడించి ప్రభావితం చేస్తున్న నిపుణులకు **ప్రత్యేక గుర్తింపు** ఉంటుంది. వ్యక్తులు లేదా సంస్థలు వారి ఆవిష్కరణలు ఎన్నయినా **31 మార్చి, 2017** లోగా మాకు చేరేలా పంపండి.

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation-India, Satellite Complex,**
**Premchand Nagar Road, Ahmedabad -380 015, Gujarat**
**Phone: (079) 26732456, 2095, Fax: (079) 26731903,**
**Email: campaign@nifindia.org,**
**Website: www.nif.org.in**

**గమనిక :** వృత్తిపరమైన నేపథ్యం/ అనుభవం ఉన్నవారు మరియు వృత్తివిద్యా కోర్సులలో ఉన్న విద్యార్థులు ఆవిష్కరణలు / ప్రతిపాదనలు పంపుటకు అర్హులు కారు. అయితే పునాది స్థాయిలో ఆవిష్కరణలకు విలువను జోడించుటకు వారి సేవలను ఎన్.ఐ.ఎఫ్. ఆహ్వానిస్తోంది. అర్హతలు మరియు సూచనలకు సంబంధించి మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ **http://www.nif.org.in/announcement**.చూడండి.

**సూర్యుడిలా వెలగాలి అనుకుంటే ముందు సూర్యుడిలా కాలడం నేర్చుకో.**

# రైతుల కొరకు రైతులు తయారు చేసిన
# అమ్మకానికి సిద్ధంగా వున్న ఇన్నోవేషన్లు

## బుల్లెట్ శాంతి

**సమస్య – పరిష్కారం :**

రైతులు తాము చేసే వివిధ వ్యవసాయ కార్యకలాపాలకి తప్పనిసరిగా ట్రాక్టరు, ఎడ్ల జత లేదా కూలీలమీద ఆధార పడవలసి వస్తుంది. తక్కువ భూమికల చిన్నకారు రైతులకి ట్రాక్టర్ కొని వాడటం అన్నది అందుబాటులో లేని విషయం. నిజం చెప్పాలంటే వాళ్ళకున్న భూమికి ట్రాక్టరు అవసరం లేదు. కిరాయికి తీసుకుని పని చేయించాలన్నా తగినంత భూమి ఉండదు. ఒక ఎద్దుల జతను పోషించే ఖర్చు రానురాను పెరిగిపోతోంది. ఇక కూలీలలను పెట్టుకోవాలంటే వ్యవసాయ కాలంలో వారు దొరకరు, దొరికినా చాలా కూలీ చెల్లించాల్సి వుంటుంది. వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలనుకునే రైతుకు ఇవన్నీ ఖర్చును పెంచేవే అవుతాయి. ఖర్చులే కాక తరచుగా వచ్చే కరువు కాటకాలు రైతులను సృజనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహిస్తున్నాయి. గుజరాత్‌కు చెందిన 'మన్సుఖ్ భాయ్ జఘాని' క్రియాశీలకంగా ఆలోచించి, వ్యవసాయానికి కావలసిన పనులన్నీ చేసేవిధంగా అంటే ట్రాక్టరు, ఎద్దులు, కూలీలు చేసే దాదాపు అన్ని పనులను చేయగలిగిన "బుల్లెట్ శాంతి" అనే ఒక మినీ ట్రాక్టరును తయారు చేశాడు. ఈ పరికరం రైతుల వ్యవసాయ పనులన్నింటిలోను సహాయకారిగా ఉంటుంది.

**పరికరం :**

మన్సుఖ్ భాయ్ బుల్లెట్ శాంతిని మూడు చక్రాల ట్రాక్టరుగా రూపొందించాడు. వ్యవసాయ పనులైన దున్నటం, పాపనం (గుంటక), విత్తనం వేయటం, గొర్రు తిప్పటం, మందులు స్ప్రే చేయటం, అంతర సేద్యాలు,



కష్టాల సారాంశమే విజయం.



చదును చేయటం, రవాణా మొదలైన అన్ని పనులకు వేరువేరు అదనపు పరికరాలను దీనికి అనుసంధానం చేసుకుని పై పనులన్నిటిని చేసుకోవచ్చు.

**సాంకేతిక వివరాలు :**

❀ రెండు ఎకరాల పొలాన్ని ఒక లీటరు డీజల్‌తో దున్నుకోవచ్చు.

❀ భూమి రకాన్ని బట్టి 8 గంటలలో 8 నుండి 12 ఎకరాల వరకు దున్నుకోవచ్చు.

❀ అంతర సేద్యాలకు అనువుగా వెనక చక్రాల మధ్య దూరాన్ని ఎక్కువ –తక్కువ చేసు కోవచ్చు.

❀ ఈ పరికరం 5.5 హార్స్‌పవర్‌ల డీజిల్ ఇంజన్‌తో పని చేస్తుంది.

భూమి రకాన్ని బట్టి ఈ పరికరం పని చేసే విధానంలో స్వల్ప మార్పులు ఉండవచ్చు.

**ముఖ్యాంశాలు :**

❀ సాధారణంగా లభించే టిల్లర్‌లు ట్రాక్టర్‌లకన్నా సైజులో చిన్నదిగా వున్నా, ఎద్దులకన్నా సమర్థవంతంగా పని చేస్తుంది.

❀ దృఢంగా ఉండి, తక్కువ ఇంధనంతో చాలా సులభంగా పని చేసుకోవచ్చు.

❀ అనువైన వ్యవసాయ పనిముట్లను సులభంగా బిగించుకోవచ్చు, తీసివేయవచ్చు.

❀ తేలికగా ఉండటం వల్ల భూమిలోపలికి ఎక్కువగా దిగబడదు.

❀ హైడ్రాలిక్ మరియు రివర్స్ గేర్ సదుపాయం కూడా కలదు.

❀ వ్యవసాయ పనులకే కాకుండా, పండ్లతోటలు, పూల తోటల్లో కూడా విరివిగా వాడుకోవచ్చు.

**పురస్కారాలు :**

❀ 2001వ సంవత్సరంలో "మొదటి జాతీయ గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలు"లో మన్సుఖ్ భాయ్‌కి జాతీయ పురస్కారం లభించింది.

❀ అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన 'ఫ్రోబ్స్' పత్రిక భారతదేశంలోని వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన 7 మందిలో ఇతనికి స్థానం లభించింది. వివరాల కొరకు :

**e-mail at info@nifindia.org**
**Mobile number: 9925447400**






## పల్లెసృజన

**చందాదారులకు విజ్ఞప్తి**

మీ చందాను పునరుద్ధరించుకునేవారు మీ చందాను పంపేటప్పుడు సభ్యత్వ సంఖ్యను తెలియజేయ గలరు. మీ సభ్యత్వ సంఖ్య, చందా తిరిగి కట్టవలసిన తేదీలు పల్లెసృజన పత్రిక పంపే గోధుమ రంగు కవరుపై అతికించే మీ చిరునామా లేబుల్‌లో మీ పేరు పైన ముద్రించబడి వుంటుంది.

**వివరాలకు ఫోన్ : 040-2711959**




**సమస్య – పరిష్కారం :**

పొలాలలో పసుపు లేదా అల్లం నాటడం చాలా శ్రమతో కూడుకున్న పని. నాటే కూలీలు ఎక్కువసేపు వంగుని పొలంలో గుంత చేసి, అందులో అల్లం లేదా పసుపు ముక్కను నాటి మళ్ళీ దానిపై మట్టితో కప్పాలి. ఇలా పొలంలో కొన్ని వేల మొక్కలు నాటడం వల్ల కూలీలు శారీరకంగా విపరీతమైన అసౌకర్యానికి గురౌతారు. ఈ శారీరక శ్రమ వల్ల కూలీలు లభించే అవకాశం తక్కువ. ఒకవేళ లభించినా ఎక్కువ కూలీని ఆశిస్తారు. ఫలితంగా రైతుకు విపరీతమైన కూలీల ఖర్చు పెరిగుతుంది. ఈ కారణంగా రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పసుపు, అల్లం నాటలేక పోతున్నారు. ఈ సమస్యను గమనించిన మహారాష్ట్రకు చెందిన 'ఇందర్‌జిత్ బల్వీర్‌సింగ్ ఖాస్' అనే సృజనాత్మక రైతు వీటిని నాటడానికి ఒక పరికరాన్ని కనుగొన్నాడు. దీన్ని ఉపయోగించటం వలన పొలాల్లో సులభంగా మామూలు గింజలు విత్తనం వేసినట్లుగా అల్లం, పసుపులను నాటుకోవచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పొలంలో నాటుకునే అవకాశముంటుంది.

**లక్ష్యం లేకపోవటం కన్నా పెద్ద నేరం ఏదీ ఉండదు.**

**పరికరం :**

ట్రాక్టర్‌కు అనుసంధానం చేయగల ఈ పరికరం పసుపు లేదా అల్లం దుంపలను ఎంత దూరంలో నాటలో కూడా నిర్ణయించుకోవచ్చు. ఈ పరికరం పొలంలో గుంత తీసి, అందులో దుంపను వేసి దానిపై మట్టిని కూడా కప్పేస్తుంది. ఇందులో దుంపలను తగిన మోతాదులో వేసుకునేందుకు ఒక డబ్బా ఏర్పాటు చేయబడి వుంటుంది. దాని నుండి ఒక్కో దుంప ఒక చైను సహాయంతో భూమి వరకు తీసుకు వెళ్తుంది. అక్కడ ఈ దుంప పరిమాణాన్ని బట్టి దానికి తగ్గ గుంతను చేసి, పొలంలో నాటుతుంది.

**సాంకేతిక వివరాలు :**

❀ ట్రాక్టరుకు అనుసంధానం చేయబడిన ఈ పరికరం పొలంలో వరుసల మధ్య దూరాన్ని నాలుగున్న నుండి ఐదున్నర అడుగుల వరకు ఏర్పాటు చేసుకునే సదుపాయం కలిగి వుంటుంది.





– పరికరం క్రింద ఏర్పాటు చేయబడిన ఒక చక్రం ద్వారా మొక్కల మధ్య దూరాన్ని 6, 9, 12 అంగుళాల దూరంలో నాటుకునే సదుపాయం కలిగి వుంటుంది.

**ముఖ్యాంశాలు :**

❀ సాధారణంగా 20 నుండి 30 మంది కూలీలు చేసే పనిని ట్రాక్టర్ డ్రైవర్‌తో కలిపి 5 మంది చేయవచ్చు.

❀ ఈ పరికరం ద్వారా సరియైన లోతులో, సరియైన దూరంలో దుంపలను నాటుకోవచ్చు.

❀ ఒక క్రమ పద్ధతిలో నాటబడి వుంటుంది కాబట్టి పంట దిగుబడి కూడా పెరిగే అవకాశం వుంటుంది.

❀ రైతాంగానికి కూలీల ఖర్చు విపరీతంగా తగ్గే అవకాశం ఉండటం వల్ల ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసకోవచ్చు. ●

**వివరాలకు సంప్రదించండి:**

**Phone: 7926732456, 26732095**
**E mail: bd@nifindia.org**
**https://www.youtube.com/watch?v=NXLFcJ6u1FY**

**ఎన్.ఐ.ఎఫ్. లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ**


నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గత 14 యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై ఒక వెబ్‌సైట్ తయారు చేసింది. ఈ జ్ఞానమంతా వెబ్‌సైట్ www.nifindia.org లో చూడవచ్చు. అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞానం కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే

**NIF టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 5555**

కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది.

**ఒక్కొక్కప్పుడు బడి మానేసి స్నేహితులతో షికారుకెళ్ళడమే మంచిదేమో. ఎందుకంటే ఎదిగాక అనిపిస్తుంది.... నాకొచ్చిన మార్కులలో ఆనందం లేదు. కానీ నా జ్ఞాపకాలలో ఆనందం ఉంది అని.**



# చిన్న (వారి) ఆలోచనలను ఎందుకు వ్యాపింపజేయలేము?

## ప్రొ. అనిల్ గుప్తా

జులై-డిసెంబర్-2016 'హనీబీ' పత్రిక సౌజన్యంతో
జె. శశిమోహన్
స్వేచ్ఛానువాదం

చాలామంది ఇన్నోవేటర్లు స్థానిక సమస్యలను పరిష్కరించటంలో బహుమానాల కొరకే కాక, కేవలం తమ ఆత్మానందం కోసం చేస్తున్నారు. చాలా కొద్దిమంది మాత్రమే తమ ఇన్నోవేషన్లని వ్యాపారాత్మకంగా లాక్కోగలుగుతున్నారు. మిగిలినవారు తమ ఆలోచనలని సమాజ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని నలుగురికీ వెల్లడించేస్తున్నారు. సమాజానికి బహిర్గతం చేసిన ఈ ఆలోచనలన్నీ కూడా వాడుకుంటున్నారా? అంటే లేదనే చెప్పాలి. వీటిని జన బాహుళ్యంలోకి తీసుకు రావటానికి అయ్యే ఖర్చులను తగ్గించ గలిగినప్పుడు ఇవి ఆచరణల కిందకి మారుతాయి. అంతవరకు కూడా అవి పనికి రాకుండానే ఉండిపోతాయి. ఇక్కడ ఖర్చులు అంటే ఇన్నోవేషన్ వివరాలు తెలుసుకోవటం, అసలు ఇన్నోవేటర్ని వెతకటం, ఆ వివరాలను స్థానిక భాషలోకి తర్జుమా చేయటం, చదువు రానివారైతే వారికి అర్థమయ్యే భాషలో చెప్పగలిగే వారిని వినియోగించుకోవటం, అవసరమైనప్పుడు ఇన్నోవేషన్లకి ఒక రూపం కల్పించి, వాటిని క్షేత్ర స్థాయిలో పరీక్షించటం, ఇంకా అవసరమైతే మార్పులు, చేర్పులు చేయటం మొదలైన చాలా ప్రక్రియలు, ఖర్చులు ఉంటాయి. ఇన్నోవేషన్ గురించి సమాచారం తెలిసిన తర్వాత కూడా అవి ఆచరణసాధ్యం కానివిగా ఉండిపోవచ్చు. ఒక ఇన్నోవేషన్ని వాడుకలోనికి తీసుకు రావటం అన్నది అంత సులభమైన పని కాదు. ఎన్నో ప్రయోగాలు, ప్రక్రియలు, మరెందరి సహకారమో అవసరం అవుతుంది. తర్వాత కూడా తయారు చేయటం నుంచి వాడుకలోనికి తీసుకు రావటం వరకు ఎన్నో దశలు, ఎంతో మంది సహాయం అవసరమౌతుంది.

చాలా ఇన్నోవేషన్లు నలుగురికీ చెప్పదగినంత గొప్పవేం అయి వుండవు. కాకపోతే ఆ ఆలోచనల వెనక

**విద్యార్థులలో ఉండాల్సిన ముఖ్య లక్షణం ప్రశ్నించటం. వాళ్ళకా అవకాశమివ్వండి.**

దాగివున్న పట్టుదల, అటువంటి ఆలోచనలే చేస్తున్న వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. మనం ఒక ఇన్నోవేషన్ యొక్క ఉపయోగాన్ని గురించి చెప్పేటపుడు దాని వెనక వున్న కష్టము, కృషి గురించి చెప్పటం లేదు. అంటే ఇన్నోవేషన్ గురించి పూర్తిగా చెప్పటం లేదన్నమాట. ఒక రైతు తన పొలంలో వున్న చీడ నివారణకి మిత్ర పురుగులను ఆహ్వానించటానికి ఒక రకమైన మొక్కలని వాడి, మంచి ఫలితాలు సాధిస్తున్నాడు అనుకుందాం. ఈ విజ్ఞానాన్ని అటువంటి మొక్కలు దొరకని మరొక ప్రాంతం వారికి చెప్తే వారికి ఈ జ్ఞానం పనికి రానిదిగా అనిపిస్తుంది. పనికిరాని జ్ఞానంకదా అని చెప్పకుండా ఉంటే, ఈ జ్ఞానాన్ని ఉదాహరణగా తీసుకుని తమ సమస్యలకి మరొక మొక్కని వెతకాలి ఆలోచించే వారి ఆలోచనకి, ఉత్సాహానికి అన్యాయం చేసిన వారమౌతాం. అందుకే వాళ్ళు ఇలా చేశారు, మీరూ అలాగే చేయండి అని చెప్పేకన్నా, 'వాళ్ళు అలా చేశారు, మీరూ మీ సమస్యలకి వారి పద్ధతిలోనే పరిష్కారం వెతుక్కోవచ్చునేమో ఆలోచించండి' అని చెప్పాల్సి వుంటుంది. అంటే మనం ఇన్నోవేషన్ల గురించి ప్రచారం చేసే పద్ధతిని మార్చుకోవలసి వుంటుంది. "వాళ్ళెవరో చేశారు కనుక మీరూ చేయండి అని చెప్పకుండా, వారి సమస్యలకి వారు ఆవిధంగా పరిష్కారం కనుగొన్నారు. మరి మీరు, మీ సమస్యలకి మీ పద్ధతిలో పరిష్కారం చేసుకోవాలనే ఆలోచనలు చేయండి" అని చెప్పాలి.

ఉచితంగా దొరికే సలహాలు, ఆలోచనలకి త్వరగా ప్రాచుర్యం లభించదు. సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వాలు వాటిని అంతగా పట్టించుకోవు. కారణం ఉచితంగా దొరికే వాటికి విలువ లేదని, చవకబారు అనే ఒక ఆలోచన ప్రజల మనసులో నాటుకుపోయి వుంది. అందులోనూ ఇటువంటి ఆలోచనలు చదువు రానివారు, సామాన్య రైతులు, అసంఘటిత రంగం నుంచి వచ్చినవారు అని తెలిస్తే ఇక ఎవ్వరూ దానిని పట్టించుకోరు. లేదా మరింత నిర్లక్ష్యం చేస్తారు కూడా. హర్యానాకి చెందిన ఒక రైతు 'హర్భజన్ సింగ్' చేసిన ఒక ఆసక్తికరమైన వ్యవసాయ ప్రయోగాన్ని ఎన్.ఐ.ఎఫ్. గుర్తించింది. అతను తన ప్రతి పంటకి ఒక వరుస విడిచి ఇంకొక వరుసకి నీరందించి, నీటి వినియోగాన్ని తగ్గించాడు. క్రిమి సంహారక మందులను చాలా మితంగా వాడినా అతని పంట దిగుబడి పెరిగిందే కాని, తగ్గలేదు. ఈవిధంగా నీటి వినియోగం పొదుపుగా చేయటం వలన ఉత్పత్తి పెరుగుతుంది అని అనేక పరిశోధనల్లో తేలింది.

వ్యవసాయానికి వాడే నీటికి ఎంతో కొరత ఉండి కూడా ఈ ఆలోచనకి, ఈ ప్రయోగాలు ఎందుకు ప్రాచుర్యం పొందలేదు? చాలా సులభమైన మార్గం అని దీన్ని ప్రక్కకు పెట్టేశారా? చిన్న ఆలోచనలు సులభమైన మార్గాలకి ప్రాచుర్యం కలిగించటానికి మన విధానకర్తలు, విస్తరణాధికారులు విస్మరిస్తున్నారా? అలాగే అనిపిస్తోంది. దేశానికి, రైతుకి కూడా ఎంతో మేలు చేసే ఇటువంటి చిన్న ఆలోచనలు, ప్రయోగాలను ఎందుకు ఎవరూ పట్టించుకోవటం లేదు? ఆర్థిక వ్యవస్థలో జ్ఞానానికి సంబంధిచిన ఆలోచనలను పట్టించుకోకుండా, వస్తువులు, డబ్బుకు సంబంధించిన ఆలోచనలకు మాత్రమే త్వరగా ప్రాచుర్యం లభిస్తోంది. ఈ ప్రక్రియ కేవలం భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదే. పాలకులు, ప్రజలు కేవలం డబ్బుని గురించిన ఆలోచనలు మాత్రమే వింటారు. ఈ పద్ధతి మారాలి. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయి, తిరిగి పంటలకు చీడ పీడలు తట్టుకొనే శక్తి తగ్గిపోయి, దిగుబడి కూడా క్షీణిస్తున్న ఈ తరుణంలో ఇటువటి చిన్న చిన్న వ్యవసాయ నిర్వహణ పాఠాలనుంచి రైతులు చాలా లాభపడే అవకాశం ఉంది. ఏ ఇన్నోవేటర్కైనా తన ఆలోచన, సృజన చేసినప్పటికన్నా, అది నలుగురికి ప్రయోజనం చేకూర్చింది అని తెలిసినప్పుడే ఆనందం కలుగుతుంది.

మీకు ఇటువంటిదే చిన్న ఆలోచనకి సంబంధించిన ఇంకొక ఉదాహరణ చెపుతాను. చాలా కాలంగా కూరగాయలు పెంచటంలో కొన్ని పంటలకి కూడా చీడ పీడల నివారణలో పాటు పడే పద్ధతి ఉంది. చాలామంది రైతులు ఈ పద్ధతిని ఉపయోగించి మేలు పొందారు కూడా. దీనిని ఉపయోగం గురించి శ్రద్ధగా చేసిన రచనలు చాలా ఉన్నాయి. కానీ మన శాస్త్రవేత్తలు ఈ ఆలోచనని పద్ధతిని

**దేశంలో చాలా తెలివైన వారు పాఠశాల గదుల్లో చివరి బెంచీలో కూర్చువారై ఉండొచ్చు.**

ఎందుకు వాడమని చెప్పటం లేదు. రైతులు చాలా సులభంగా పాటించ గలిలిన ఈ చిన్న చిట్కా చాలా సులభమైన ఆలోచనలని విస్మరిస్తున్నారా? ఈ పద్ధతి పాటించమని చెపితే వారు స్వయం సమృద్ధి సాధించి, వారంతట వారే ఇంకొన్ని చిన్న చిన్న ఆలోచనలు చేసి బాగుపడి పోతారని భయమా? అధికంగా చేస్తే రైతుకి, దేశానికి కూడా మంచిదే కదా! ఇటువంటి చిన్న ఆలోచనలపై ప్రయోగాలు పనికి రావు. కాని, కేవలం పెద్దపెద్ద ఖర్చుతో కూడాన పరిష్కార మార్గాలే మంచివి అనుకొనే మన ఆలోచనా సరళి మారాలి.

గుజరాత్ సాంకేతిక విశ్వవిద్యాలయం వారు ఒక డజనుకు పైగా గ్రామస్థాయి ఇన్నోవేటర్లని తమ కళాశాలలకి అతిథి విద్యా బోధకులుగా నియమించినప్పుడు ఆ ఇన్నోవేటర్‌ల గౌరవం ఎంతో పెరిగింది. వారిలో చాలామంది వేరువేరు కళాశాలలకి వెళ్ళి తాము కొద్ది వనరులతో ఎంతో మంచి ఇన్నోవేషన్‌లు చేశామో చెప్పినప్పుడు అక్కడి అధ్యాపకులు, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. కానీ ఎందుకో ఆ ఆచారం కొనసాగలేదు. ఇతర విద్యాసంస్థలు కూడా గ్రామస్థాయి ఇన్నోవేటర్‌లని అనుబంధ విద్యా బోధకులుగా పిలిచే పద్ధతి ప్రవేశ పెడితే వనరులు కాదు, మేధస్సు ముఖ్యం అని అందరూ తెలుసుకో గలుగుతారు. చాలా సాధారణంగా ఆలోచించి పెద్ద పెద్ద సమస్యలకి చిన్న డిజైన్‌లలో పరిష్కారాలు కనుగొనడం సాధ్యమేనని అదరికీ అవగతమవుతుంది.

భారత రాష్ట్రపతిగారు తాను నివసించే రాష్ట్రపతి భవనంలో కొన్నాళ్ళు ఉండేలా ఇన్నోవేటర్‌లకి ఆతిథ్యం ఇచ్చే కార్యక్రమం అమలులో ఉంది. ఒక విద్యార్థికి కానీ, లేదా ఇన్నోవేటర్‌కి కానీ దేశపు అత్యున్నత గుర్తింపు ఇదే కదా. కానీ కేవలం ఈ కార్యక్రమం అమలు జరపటం వలన అందులో పాల్గొన్న ఇన్నోవేటర్‌లు, విద్యార్థుల ఆలోచనలు, కల్పనలకి విస్తృత ప్రచారం కలగటం లేదు. విధాన నిర్ణయాలు చేసేవారు, శాస్త్రవేత్తలు, ఇతర నిష్ణాతులతో ఇన్నోవేటర్లని కలపాలని, తద్వారా వారి ఆలోచనలను ఇంకా అభివృద్ధి చేస్తే మంచి స్పందన కలుగుతుందన్న ఆశతో చాలా ప్రయత్నాలు చేశాం. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ వ్యాపార వస్తు ప్రదర్శనలలో ఈ ఇన్నోవేటర్‌లు పాల్గొనేలా ఏర్పాటు చేశాం. శోధయాత్రలలో వారి ఆలోచనలను ప్రచారం చేశాం. ప్రజలు, ప్రయివేటు వ్యక్తులు, ప్రచార మాధ్యమాలు గ్రామస్థాయి రైతులు, మెకానిక్‌లు, కళాకారుల ఇన్నోవేషన్‌లకి తగినంత ప్రచారం కల్పించటం లేదు. ఆలోచనలని ప్రజలకి ఉచితంగా చెప్పినా స్వీకరించి ఆచరణలో పెట్టడం లేదు. నలుగురికీ ఆలోచనలు చెప్పటం ఒక వంతయితే వాటిని తమ మేలుకే వాడుకొనేలా ప్రోత్సహించటం ప్రేరేపించటం కష్టమైన భాగంగా మిగిలిపోతోంది.

గత రెండున్నర దశాబ్దాల కాలంలో హనీబీ సంస్థ ప్రారంభంలో పల్లెజ్ఞానాన్ని శోధించటం, గ్రంథస్థం చెయ్యటం లాంటివి మాత్రమే చేసి, కాలక్రమేణా విలువని పెంచటం మార్పులు, చేర్పులు చెయ్యటం, వీలైనంత వరకు వివిధ రాష్ట్రాలలో స్థానిక భాషల్లో ఈ జ్ఞానాన్ని ప్రజలకి అందుబాటులోకి తేవటానికి తీవ్రమైన కృషి చేసింది. భవిష్యత్తులో కూడా ఈ ప్రక్రియతో సబంధం ఉన్నవాళ్ళందరూ నిరుత్సాహపడకుండా, అదే దీక్షతో పట్టుదలతో, ఈ ఉద్యమ బలం క్షీణించకుండా ఈ జ్ఞానాన్ని మరింత ఆమోదయోగ్యంగా వితరణ చేయటానికి తగ్గ ఆలోచనలు చెయ్యాల్సి వుంది.

సాంకేతికంగా కష్టమైన వాటికి కూడా సాధారణ, చిన్న, కొద్ది వనరులతోనే సమాధానాలు దొరుకుతాయన్న విషయాన్ని అదరికీ వివరించాలి. శోధనలో మనకు తారసపడే జ్ఞానాన్ని వ్యాపారత్మకంగా కానీ, ఇతరత్రా కానీ, ఏదోవిధంగా వాడుకోవచ్చని ప్రజలకు తెలియజెయ్యటానికి కొత్త మార్గాలు ఆలోచించాలి.

రైతులు కనిపెట్టిన పంట రకాలు కానీయండి, సేంద్రియ క్రిమి సంహారక మందులు, మోటార్ సైకిల్ ఆధారిత భూమిని దున్నే పద్ధతులు కానీ, ఇలా చాలా సమాచారం ప్రజలకి చేర్చటంలో మనం ఉపయోగించిన సాధనాలు, మార్గాల అనుభవంతో మనం అనేక పాఠాలు నేర్చుకోవాలి.

**నీవు నీ భవిష్యత్తుని మార్చుకోలేవు. కానీ నీ అలవాట్లను మార్చుకోగలవు. మారిన నీ అలవాట్లే నీ భవిష్యత్తుని మారుస్తాయి.**

కేవలం చవకగా ఉందనీ, ఈ ఆలోచన అమలు చెయ్యటం వలన మీ లాభాలు పెరుగుతాయి అని చెప్పటంతో సరిపోదు. ఎవరు చెపుతున్నారు, ఎవరి గురించి చెపుతున్నారు. చెప్పింది ఆచరణలో పెట్టటంలో ఎంత సులువుంది, మార్కెట్‌లో లభించే ఖరీదైన వాటికన్నా ఈ ఆలోచన ఎంతబాగా పనిచేస్తుంది. స్థానికంగా ఉండే వ్యక్తులు ఈ ఆలోచనని ఏవిధంగా నచ్చజెపితే ఆచరణలో పెట్టడానికి ముందుకి వస్తారో, లేదా వారి ఆలోచనలు బైటకి చెపుతారో గమనించాలి. కేవలం "ఇది ఒక కొత్త ఆలోచన, దానిని మీరు అవలంబించండి" అన్నట్లు కాకుండా "ఇలా చేస్తే బాగుంటుంది, మీపని సులువై మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంది" అని చెపితే మంచిదేమో. ఉచితంగా వచ్చినా, బలవంతాన రుద్దితే ఎవ్వరూ హర్షించరనిపిస్తోంది. వాళ్ళకి నమ్మకం కలిగించాలి.

మనం మన ఆలోచనా సరళి కొంత మార్చుకొని కొత్త పద్ధతులు కనుగొన్న రైతుల వద్దనుంచి నేర్చుకోవడం ప్రారంభించాలి. గ్రామస్థాయి ఇన్నోవేటర్‌లు, కార్మికులు, ముఖ్యంగా మహిళలను వ్యవసాయ క్షేత్రాలలో పరిశోధనలు జరిగే స్థలాన్ని కేంద్ర బిందువుగా వారిని కలిసి శాస్త్రీయ, పునాది స్థాయి పద్ధతుల మేళవింపుకి నాంది వెయ్యాలి. గత 26 సంవత్సరాలుగా హనీబీ ఇదేపని చేస్తున్నది. వారివద్దనుంచి వ్యవసాయానికి సంబంధించిన సవాళ్ళను గుర్తించి, ముఖ్యంగా వాతావరణ మార్పుల వలన వచ్చే సమస్యలని వారు ఏవిధంగా ఎదుర్కోని పరిష్కరించు కుంటున్నారు అనే వివరాలు తెలుసుకున్న తర్వాత శాస్త్రవేత్తలు వారితో కలిసి వారు చెప్పిన కష్టతరమైన సమస్యలకి సులభమైన పరిష్కారాలకై ఇంకా ప్రయోగాలు చేసి, వాటికి ప్రాచుర్యం కల్పించాలి. ఈవిధంగా రైతులనుంచి వారి సమస్యలను వారు ఏవిధంగా పరిష్కరించాలో తెలుసుకొని, వాటిని మెరుగుపరిచి తిరగి రైతులకే చెప్పాలి. రైతుతో ప్రారంభమై, రైతులకే చేరాలి అంతే!

ఈ విషయంలో ప్రజలు, ప్రభుత్వం ఇతర సాంఘిక స్పృహ గల వ్యక్తులు వారి అభిప్రాయాలను మాతో పంచుకుంటారని ఆశిస్తున్నాం. ఒక ఆలోచనని ప్రజల దాకా చేర్చి, దాని వలన ఖర్చులు తగ్గి, ఉత్పాదన పెరిగి, పర్యావరణం రక్షింపబడాలి. ఆర్థికంగా బలహీనులైనా ఆలోచనాత్మకంగా గొప్పవారైన ప్రజల జీవితాలు బాగు పడాలి, కేవలం గుర్తింపు మాత్రమే వస్తే లాభం లేదు. ఎవరికి ఏవిధమైన అవసరాలు ఉన్నాయో, దానికి తగ్గ జ్ఞానాన్ని అందించ గలిగినప్పుడే అందరికీ లాభం చేకూరుతుంది. అప్పుడే ఎవరి అవసరాలు వారు తీర్చుకోవటానికి ఐచ్ఛికంగా ముందుకు రావటమే కాకుండా, ఇంతకు ముందు ఎవరూ పట్టించుకోని వర్గాలని కూడా అభివృద్ధి ప్రవంతి లో ●


## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.


విక్రం రాథోడ్ సైకిల్ పంపు


రోషన్‌లాల్ విశ్వకర్మ చెరుకు కణుపులను కత్తిరించే సాధనం



గోపాల్ భిసె సైకిల్ నాగలి



మల్లేష్ సోలార్ స్ప్రేయర్, లైటు ఫ్యాన్ల రిమోట్

హైదరాబాద్ వచ్చినపుడు
'పల్లెసృజన' కార్యాలయాన్ని
తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి
సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.
'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :
67, రోడ్ నెం. 2, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959,
సెల్ : 96528 01700.


నేర్చుకోవటం వల్ల సృజనాత్మకత వస్తుంది, సృజనాత్మకత ఆలోచనలకి దారి తీస్తుంది.
ఆలోచనలు జ్ఞానాన్నిస్తాయి, జ్ఞానం మిమ్ములను గొప్పవాళ్ళను చేస్తుంది.

**ఏదైనా సమస్యకు పరిష్కారం చూపి, ఇతరుల జీవితాలను మెరుగు పరిచి,**
**మీకు బహుమానం సంపాదించి పెట్టగల**
**సాంకేతికపరమైన**
**ఆలోచన ఏదైనా మీవద్ద ఉన్నదా?**

## నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

అహమ్మదాబాద్ సమర్పించు

# ఇగ్నైట్-2017

**పాఠశాల విద్యార్థులకై స్వంత సాంకేతిక ఆలోచన మరియు ఇన్నోవేషన్ల పోటీ**

దరఖాస్తులు ఆగస్టు **31, 2017** వరకు ఆమోదించబడతాయి.

మీయొక్క లేదా ఇతరుల జీవితాలను లేదా పనిని సులభతరం చేసే కొత్త యంత్రాలు/ పరికరాలు లేదా ఇంతకుముందే వున్న వాటినిసాంకేతికపరంగా అభివృద్ధి చేసే పద్ధతులకై వెతుకుతున్నాం.

ప్రత్యేకంగా వున్న ఇన్నోవేటివ్ ఆలోచనలకి, ఇన్నోవేషన్లకి వీలైతే పేటెంట్ పొందటానికి మరియు వ్యాపార అభివృద్ధి అవకాశాలకి సహాయం అందించటమే కాక, సాంకేతిక, ఆర్థిక సహాయం కూడా అందిస్తాం.

మీవద్ద ఏదైనా సృజనాత్మకమైన ఆలోచన ఉన్నట్లయితే వచ్చి పాల్గొనండి.

దరఖాస్తులు పంపవలసిన / వివరాలకై సంప్రదించ వలసిన చిరనామా :

**IGNITE - 17**
National Innovation Foundation - India,
Bungalow, No. 1, Satillite Complex, Prem Chand Nagar Road,
Ahmedabad - 380 015., Gujarat. Ph.: 079-2673 2095, 2673 2456
E-mail : ignite14@nifindia.org, http://nif.org.in/submitidea.php

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ – 500 094.
ఫోన్ : 040–27111959, సెల్ : 9866 00 1678
**E-mail : president@pallesrujana.org, www.pallesrujana.org**

*మీ దరఖాస్తులలో దయచేసి మీ ఆలోచనలు, ఇన్నోవేషన్లు, చిత్రాలు ఉంటే డయాగ్రమ్ (ఉంటే) తో పాటు మీ పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, చదువుతున్న తరగతి, పాఠశాల/ కళాశాల పేరుతో పాటు తప్పక వ్రాసి పంపవలెను.

**మీ కలలను సాకారం చేసుకోవాలంటే మీరు ముందు కలలు కనాలి.**

చిన్నారుల జ్ఞానం

# 'ఇగ్నైట్-2016' లో బహుమతి పొందిన చిన్నారుల ఆలోచనలు



**యస్. గాయత్రి,** 4వ తరగతి,



**యస్. ప్రణవ్,** 10వ తరగతి

మేరీ చిల్డ్రన్ స్కూల్, కొచ్చి, కేరళ



**ద్విచక్ర వాహనానికి అత్యవసర సిగ్నల్**

ద్విచక్ర వాహనం ప్రమాదం జరిగి మనిషి క్రింద పడిపోతే వెనకనుంచి వచ్చే వాహనాలు కొట్టేయకుండా వెంటనే తెలియజేసే సూచిక



**షరీన్ షేక్,** 7వ తరగతి
యస్‌డియంసి
ప్రాథమిక పాఠశాల
న్యూఢిల్లీ



**చేతులు కడుక్కోమని గుర్తు చేసే టిఫిన్ బాక్స్**

భోజనం చేసే ముందు, తర్వాత చేతులు కడుక్కోమని తెలియజేసేలా డబ్బాపైన, డబ్బా లోపల సూచిక.



**అర్జిత బి. పాత్ర,**
6వ తరగతి
బాజి రౌత్ ఛాత్రభాస్
ఆశ్రమ పాఠశాల,
ఒడిస్సా




**వాహనాలలోపల ఏదైనా ప్రమాదం జరిగితే బయటి వారికి తెలియజేసే సాధనం**

ఢిల్లీలో నిర్భయ బలత్కార కేసు లాంటి సంఘటనలు జరగకుండా లోపల వున్న వ్యక్తి బయటి వారికి ప్రమాద సూచికను తెలియజేసే సాధనం.



**రోషన్‌శోడి,** 6వ తరగతి
షాష్కియ బాలక్
ఆవాసియా విద్యాలయ్,
ఛత్తీస్‌ఘర్



**ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేసే సాధనం**

ఎన్నికల సమయంలో రిగ్గింగ్ సమస్యను అరికట్టడానికి ఓటింగ్ పంథాను ఎప్పటికప్పుడు అవసరమున్న వారికి తెలియజేసేలా సాధనం.



**ముస్కాన్ జవాల్కర్,**
7వ తరగతి
ప్రభుత్వ జ్ఞానోదయ
రెసిడెన్సియల్ స్కూల్,
మధ్యప్రదేశ్



**అన్ని దిశలకు గాలిని చిమ్మే ఎయిర్ కూలర్**

సాధారణంగా కూలర్‌లు ఒకేవైపుకు గాలిని వీస్తాయి. అలా కాక, గదిలోని అన్ని వైపులకు గాలిని ప్రసరింపజేసేలా కూలర్ ఉంటే అందరికీ సౌకర్యంగా ఉంటుంది.



**ఇందు మానిక్ పురి,**
7వ తరగతి
ఆస్థా విద్యామందిర్
ఆంగ్ల పాఠశాల,
ఛత్తీస్‌ఘర్



**సెప్టిక్ ట్యాంకు ఎంతవరకు నిండింది, ఒత్తిడిని తెలియజేసే పరికరం**

స్వచ్ఛతపై అవగాహన పెరిగిన తర్వాత దేశంలోని ప్రతి గ్రామంలో సెప్టిక్ ట్యాంకులు వెలిశాయి. అవి పొంగిపోయి, గ్యాస్ నిండిపోయి ప్రమాదంగా పరిగణించకుండా తెలియజేసే విధానం.



**యస్. వంచినాథన్,** 7వ తరగతి
స్వామి వివేకానంద మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్,
తిర్పూర్, తమిళనాడు



**కర్రపెండలాన్ని త్రవ్వి తీసే యంత్రం**

కర్రపెండలాన్ని చేతితో సులభంగా త్రవ్వి తీసే సాధనం.



**ధనంజయ్ దేవ్‌రే,**
8వ తరగతి
కలింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
సోసియల్ సైన్సెస్,
భువనేశ్వర్, ఒరిస్సా.



**కుట్టుమిషన్‌లా పనిచేసే కూరగాయలు తరిగే యంత్రం**

అవిభక్త కుటుంబాలలో, క్యాంటీన్లలో, దేవాలయాలు, అన్న సత్రాలలో ఎక్కువ మోతాదులో కూరగాయలు తరిగటానికి కుట్టు మిషన్‌కి సూది స్థానంలో ఒక కత్తి ఏర్పాటు చేస్తే చాలు అంటున్నాడితను.



**శభాతి కుత్రుక,**
8వ తరగతి
కలింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
సోషియల్ సైన్స్,
భువనేశ్వర్, ఒడిస్సా.



**దుంపలను త్రవ్వి తీసే యంత్రం**

తన తండ్రి పొలంలో చిలగడ దుంపను త్రవ్వి తీసే కష్టం తగ్గించటానికి ఈ యంత్రం రూపొందించింది కత్రుక. దీనికే చిన్న చిన్న మార్పులు చేస్తే అన్ని దుంపలు త్రవ్వి తీయటానికి వాడుకోవచ్చు అంటోంది.



**మైత్రి దేవి,** 9వ తరగతి
ప్రభుత్వ బాలికల పాఠశాల
రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్



**పాత్రల శుభ్రతను తెలియజేసే పరికరం**

మనం వాడుతున్న పాత్రలు కనిపించేంత శుభ్రంగా ఉన్నాయా? ఎంత శుభ్రం చేసి గూట్లో పెట్టినా కొంత కాలానికి వాటిపై మరకలు, దుమ్ము పడటం జరుగుతూ వుంటుంది. ఒక్కోసారి కడిగిన వాటినే మళ్ళీ కడగాల్సి వస్తుంది. తన తల్లి వంట చేసే ముందు, భోజనం పెట్టే ముందు, కడిగిన పాత్రలనే పరిశుభ్రత కోసం మళ్ళీ మళ్ళీ కడుగుతూ వుంటే చూసిన మైత్రీ దేవికి ఒక ఆలోచన వచ్చింది. అదే 'పాత్రలు ఎంత శుభ్రంగా ఉన్నాయో తెలియజేసే పరికరం'. ఇటువంటి పరికరం ఉంటే శ్రమ తప్పుతుంది, వ్యక్తిగత, పరిసర ఆరోగ్యం కూడా బావుంటుంది.

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా భావించే మైత్రీదేవి పర్యావరణ పరిరక్షణకి పాటు పడాలని కోరుకుంటోంది. తనలాగనే తోటివారు కూడా సమాజానికి మేలు చేసే ఆలోచనలు నలుగురితో పంచుకోవాలని సలహా ఇస్తుంది.

## సంస్కృతి, సాంప్రదాయం, సృజనాత్మకతను కాపాడుకుంటున్న 'చెక్మాల' ప్రాంతం

### త్రిపుర రాష్ట్రం లో

# 35వ జాతీయ శోధయాత్ర



దేశంలోనే అత్యధిక శాతంలో విద్యావంతులైన ఆదివాసీలు నివసించే ప్రాంతంలో 35వ శోధయాత్రలో భాగంగా నడవటం అంతః ప్రేరణాత్మక అనుభూతి. భౌగోళికంగా దుర్భేద్య ప్రాంతంలో వున్నా త్రిపుర రాష్ట్రం 2013లో అక్షరాస్యతా శాతంలో కేరళ రాష్ట్రాన్నే మించిపోయింది. వాతావరణం సానుకూలంగా వున్న ఎండాకాలంలో పిల్లల చదువుకై ఇక్కడ అనేక ప్రైవేటు పాఠశాలలు ప్రత్యేకించి నడుపుతారు! త్రిపుర లోని 'గాంధాచల్' ప్రాంతంలో పేదరికం ఇప్పటికీ కనిపిస్తోంది. బాంగ్లాదేశ్ సరిహద్దులో వున్న ఈ ప్రాంతం చారిత్రాత్మకంగా ఎన్నో సాంఘిక ఉద్యమాలకి పట్టుకొమ్మగా నిలిచినా, ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. ఈ ప్రాంతంలో శోధయాత్రీకులు సాంప్రదాయ చేనేత వస్త్రాలు, వివిధ రకాల పంటలు తరతరాల నుంచి వున్న సంగీత వాయిద్యాలు, విలువలను పంచుకునే ఉత్తమ సంస్కృతి, గుండె నిండా ఆతిథ్యం ఇవ్వాలనే కోరికలను చవిచూశారు. స్త్రీలు తమ జీవితంలోని పంచ వన్నెలని ప్రతిబింబించేలా మడిచి పెట్టగలిగే మగ్గాలపై రంగురంగుల బట్టలు నేస్తూ వుంటే, యువతరం మాత్రం పాత కొత్తల మేలుకలయిక గల డిజైన్లతో వస్త్రాలు నేస్తుంటారు. ఇక పిల్లలు, సమస్యా పరిష్కారంలో తమకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించి మమ్మల్ని అబ్బుర పరిచారు. తమ గొప్ప సంస్కృతిని, ఆ ప్రాంత స్థానిక జ్ఞానాన్ని చెక్మా, త్రిపుర, రైంగ్ మొదలైన తెగల వారు కాపాడుకుంటూనే తమ అస్తిత్వాన్ని రక్షించుకుంటున్నారు. వారి జీవన విధానాన్ని కాపాడుకుంటూనే, దోపిడీకి గురి కాకుండా నూతన శాస్త్ర సాంకేతిక పద్ధతులు వీరికి అందుబాటులోకి తీసుకు రావటానికి వారికి చేయూతనివ్వాలి.

మీరు కాన్సర్ రోగానికి ఏ మందులిస్తారు? అని అడగగా, దానికి అనంతకుమార్ చెక్మా అనే 85 సంవత్సరాల మూలికా వైద్యుడు నవ్వుతూ చెప్పిన సమాధానం..... "మీ ప్రశ్నకి నేనెలా సమాధానం చెప్పాలి? రోగ లక్షణాలు తెలుసుకోకుండా, నేనేమందులూ ఇవ్వను. చాలా రకాల క్యాన్సర్లు ఉన్నాయని మీకు తెలుసా?"...... యాత్రీకులం అంతా ఆశ్చర్యపోయాం. దేశంలో చేసిన ఏ శోధయాత్రలో కూడా ఏ మూలికా వైద్యుడూ చెప్పని సమాధానమిది! ఇతనివద్ద చాలా వివరంగా రోగాలు, వాటి లక్షణాలు, వాటికి వాడవలసిన ఔషధాల వివరాలు వారి స్వంత భాషలో

**కలలు అనేవి నిద్రలో వచ్చేవి కాదు. కలలు అనేవి మీకు నిద్ర లేకుండా చేసేవి.**



లోకి తీసుకు వచ్చేలా ఆలోచన చేయాలి. ఈ పద్ధతి పాత తరంతోనే అంతరించి పోకుండా సత్వరం ఈ దిశలో చర్యలు చేపట్టాలి. ఈ దిశగా ప్రయత్నం చేసే నవతరానికి తగ్గ చేయూతనివ్వాలి.

2015వ సంవత్సరం మే నెల 13 నుంచి 18 వరకు జరిగిన ఈ 35వ శోధయాత్రలో 40 మంది యాత్రీకులు సుమారు 90 కిలోమీటర్లు త్రిపుర లోని 'ధలాయ్' జిల్లాలో ప్రయాణించారు. ఈ ప్రాంతంలో నివసించే 'చెక్మా' తెగ వారితో గడిపినపుడు సంస్కృతి, సంరక్షణ, రంగులు, సృజనాత్మకతను కాపాడటంలో వారు పడుతున్న ప్రయాస అవగమైంది. దాదాపు ప్రతి ఇంట్లో మడిచే మగ్గంపై మహిళలు చక్కటి డిజైన్లతో రంగు రంగుల చేనేత వస్త్రాలను నేస్తారు. దాదాపు అందరూ వారు నేసిన బట్టలనే ధరిస్తారు. ఇతరులకి బహుమానం ఇవ్వటానికి వాటినే వాడుతారు. అమ్మడము, కొనడము చాలా తక్కువ. ఈమధ్య యువతులు సాంప్రదాయాన్ని మేళవించి కొత్త డిజైన్లు రూపొందిస్తున్నారు. ఒకరు ఆరు మీటర్ల బట్ట నేయటానికి సుమారు 11 రోజులు పడుతుంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా వారు మగ్గంమీదనే ఉంటారు.

స్థానికంగా అనేక రకాల వరి, వంగ, పనస, ఇతర కూరగాయలు, దుంపలు, పప్పు ధాన్యాలు పండించుకుంటూ ఉంటారు. వీరు రెండు నెలల నుంచి ఆరు నెలల్లో కోతకు వచ్చే వివిధ రకాల వరిని పండిస్తారు. చేపలు ఎక్కువగా దొరకవు కనుక దొరికినపుడే వాటిని ఎండబెట్టి ఏడాది

వ్రాసిపెట్టబడి ఉన్నాయి. ఇతనే కాదు ఈ ప్రాంతంలో ఏ మూలికా వైద్యునివద్దకు వెళ్ళినా ప్రతివారి వద్దా రోగాలు, లక్షణాలు, ఔషధాలు, రోగం తగ్గిన విధానం, రోగుల పేర్లు, స్వస్థత చేకూరిన తర్వాత వారు చెప్పిన మాటలు సవిస్తరంగా వ్రాసి వున్నాయి. ఎన్నో వేల కిలోమీటర్లు దేశమంతా తిరిగి, ఎంతోమంది వైద్యులను కలిసినా ఇటువంటి పద్ధతి మేమెక్కడా చూడలేదు. అద్భుతం. కొందరు తమ చికిత్సలో పశువుల అవయవాలను కూడా వాడుతున్నారట. ఉదా.: పౌల్ట్రీ పక్షుల, కాలేయాన్ని సంరక్షించే చర్మానికి ఒక ప్రత్యేకమైన మూలిక కలిపి దానిని కొన్ని అసాధారణమైన వ్రణాలు తగ్గించటానికి వాడుతారట! మేము ఈ ప్రాంతంలో చాలాచోట్ల వ్రణాలను తగ్గించటానికి పైపూత మందులు ఇచ్చేవారినే చూశాం. చాలా ప్రత్యేకం అనిపించింది. ఇక్కడి వైద్య విధానాలలో వ్రణాలకి తినే మందులు, ఆపరేషనో చేస్తారు కాని, కేవలం పై పూత మందులనే వాడటం ఇక్కడి ప్రత్యేకత. ఈ పద్ధతిపై తగు పరిశోధనలు చేసి వైద్యస్రవంతి




**జీవితము - కాలము ప్రపంచంలో ఉత్తమమైన గురువులు.**
**జీవితం కాలాన్ని ఎలా సద్వినియోగం చెయ్యాలో చెప్తుంది. కాలం జీవితంలోని విలువలను నేర్పుతుంది.**

పొడవునా వాడుతారు. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండదు కనుక (చలి ఎక్కువగా వుంటుంది) ఎక్కువగా సహజంగా అడవుల్లో లభించే దుంపలు, కూరగాయలను వాడుతారు.

దాదాపు ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నాయి. కానీ, నీటియెద్దడి ఎక్కువ ఈ విషయంలో సత్వర చర్యలు చేపట్టాల్సి వుంది. వీరికి తగ్గ సహాయం అందించాల్సి వుంది. పాఠశాలల్లో కూడా విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, చక్కటి నీటి వసతి తప్పనిసరిగా ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఆ ప్రాంతం మొత్తం ఆరోగ్యానికి, శుభ్రతకి చాలా ప్రాముఖ్యత ఇస్తారు.

చదువుకోవాలనే తపన వీరిలో ఎంత తీవ్రంగా ఉందంటే..... తాతలు, అవ్వలు కూడా చదువుకున్న వాళ్ళే. ఇది ఆదివాసీల్లో ఉండటం చాలా గొప్ప కదా! మాకు ఎక్కడా పోషకాహార లోపమున్న పిల్లలు కనిపించలేదు. ఆర్థికంగా వెనకబడ్డ ప్రాంతమైనా ఆరోగ్యకరమైన జనం, పరిసరాలు, భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యల గురించి ఇతరులకు పాఠాలు చెప్తున్నాయి. స్థానికంగా లభించే పనస, అనాస, అరటి, లిట్చి పళ్ళను పళ్ళ రూపకంగానే కాక ఇతర రకాలుగా కూడా అమ్ముతున్నారు. ఈ దిశలో స్థానిక యువతీ యువకులకి ప్రోత్సాహమిస్తే, స్థానిక వనరులతోనే వారు వ్యాపారత్మకంగా అభివృద్ధి చెందటానికి దోహదపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఈమధ్యనే ఇంటి కప్పులకు రేకులు వాడుతున్నారు.





ఏడాదిలో ఎక్కువ భాగం వర్షాలు ఉండే ఈ ప్రాంతంలో ఇదెంతో ఊరట కలిగిస్తుంది. చాలాచోట్ల రోడ్లు బాగానే వున్నా, కొన్నిచోట్ల రోడ్లపైన నీరు పారటం జరుగుతోంది. దీని స్థానంలో క్రిందనుంచి నీరు వెళ్ళేలా కల్వర్టులు ఏర్పాటు చేస్తే బావుంటుంది. నదీ పరివాహక ప్రాంతాలలో వరి సేద్యం స్వల్పకాలికంగా లాభాలు తెచ్చినా భవిష్యత్తులో పర్యావరణం దెబ్బతినే అవకాశముంది. దీనికి బదులుగా తక్కువ నీరు వాడే వరికి ప్రాధాన్యతనిస్తే బావుంటుంది. ఉధృతంగా వర్షాలు పడ్డప్పుడు పొలం గట్లలో వేసిన నీటి కట్టలు కూడా కొట్టుకొని పోతున్నాయి.

శోధయాత్రీకులంతా ఈ యాత్రలో స్థానిక ప్రజల సంస్కృతిని చవిచూశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రీకులకు వైవిద్యాన్ని కాపాడటం, చేనేత వస్త్రాలు, పరిశుభ్రమైన వాతావరణం విషయంలో అక్కడి ప్రజల తాపత్రయం అవగాహన అయింది. వ్యవసాయానికి నీళ్ళు తోడేందుకు, పొలాలు దున్నేందుకు సైకిలు ఆధారిత పనిముట్లు వాడటం యాత్రీకులను అబ్బుర పరిచింది. వెదురు పనివారితో మాట్లాడుతున్నపుడు వారు తాము తరతరాలుగా కత్తులనే వాడి అగర్‌బత్తీల పుల్లలను తయారు చేస్తున్నామని, కానీ ఈమధ్యనే మిజోరాం నుండి వచ్చిన యంత్రంకన్నా ఎక్కువ చేయలేక పోతున్నామని చెప్పారు. స్థానికంగా వున్న చేనేత వృత్తులు, బయటినుంచి వచ్చిన కొత్త ఇన్నోవేషన్లు కలిపితే అక్కడి ప్రజలకి భవిష్యత్తులో మంచి అవకాశాలుండే ఆస్కారముంది. ఆ ప్రాంతంలో టివి, మొబైల్

**అపజయం అనే రోగాన్ని చంపే ఉత్తమమైన ఔషధం నమ్మకం మరియు శ్రమించి పని చేయటం.**

ఫోన్లు, వివిధ రకాల ప్రయాణ సాధనాలు ఉన్నా, వారి జీవన విధానంలో చెప్పుకోదగ్గ మార్పులేవీ రావటం లేదు. ఈ విషయంలో హనీబీ స్థానికంగా వున్న ఆచారాలను, పద్ధతులను మరుగున పడనీయకుండా వాటిని కాపాడ టానికి, వాటిని లాభసాటిగా చేయటానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వారికి అందుబాటులోకి తీసుకు రావటానికి సంబంధిత అధికారులు, కేంద్ర విశ్వవిద్యాలయాలు మరియు ప్రభుత్వ సహాయము తీసుకోవాలని నిర్ణయించింది.

త్రిపుర రాష్ట్రంలో 'ధోలాయి' జిల్లాలోని 'గూండా చెర్ర' ప్రాంతంలో చాలాసేపు నడిచినా, ఎక్కడా పక్షుల కిలకిలా రావాలు, అవి ఎగరటాలు కన్పించలేదు. దానికి కారణం, ఆ ప్రాంత ప్రజలు పక్షులు తమ పంటలను నాశనం చేస్తున్నాయని వాటిని ఎండబెట్టిన మట్టి ఉండలను ఒడిశలలో పెట్టి పక్షులను కొట్టి, చంపి కాల్చుకు తింటున్నారని తెలిసింది. పక్షులను చంపి తినటమే ఆచారంగా వుండటం వలన అక్కడ పర్యావరణం దెబ్బతింది. ఆఖరుకు వారి ఇళ్ళలో కూడా కోళ్ళ లాంటి పెంపకం కూడా లేకపోవటంతో చీడ పీడలకు సహజ శత్రువులు లేకపోవటం వల్ల పంటల దిగుబడి విపరీతంగా తగ్గే ప్రమాదం ఏర్పడుతోంది.

పక్షులను గురి చూసి ఎలా కొడ్తారు అని అడుగగా, ఒక వ్యక్తి దూరంగా వున్న మామిడి చెట్టును చూపించి చిటారు కొమ్మన వున్న ఒక పండును గురిచూసి కొట్టి కింద పడేశాడు. అత్యంత నైపుణ్యత చూసి యాత్రీకులంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. వీరి ఈ నైపుణ్యత ప్రాంతీయ, జాతీయ స్థాయిలలో ఏ పోటీలలో ప్రదర్శించటానికి అవకాశం లేదు. కారణం 'నీతి ఆయోగ్' నిబంధనల ప్రకారం అతను శిక్షణ పొందిన వ్యక్తి కాదు. ఇక్కడ నైపుణ్యం



ముఖ్యమా? విధి విధానాలు ముఖ్యమా అన్న విషయంపై చర్చ జరగాల్సి వుంది.

ఆ పర్వత ప్రాంతం దాటిన తర్వాత చదునైన ప్రదేశంలో మళ్ళీ పక్షులు కన్పించాయి. అక్కడి జీవనం సుఖంగా వుందని చెప్పటానికి తార్కాణంగా ఎక్కువ పొలాలు, ఎక్కువ దిగుబడి, రకరకాల పంటలు, ఎక్కువ పశువులు..... పర్యవసానంగా ఎక్కువ ఆదాయం ఉన్నట్టుగా కనిపించింది. ప్రకృతి వైవిధ్య పరిరక్షణలో పక్షులని కాపాడటం కూడా ఒక భాగమని మాకు వెంటనే అర్థమైంది. అదే వారికి చెప్పాం. అందరికీ ఆహార భద్రత కల్పించడం ముఖ్యమైన విషయం. ప్రభుత్వం ఈ పనికి ఇక్కడ పూనుకోవాలి (దాదాపు 70 శాతం మందికి ఈ అవసరమే ఉండదు). పక్షులు లేకపోవటం వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతిని, పేదరికం ఏర్పడి ప్రజలు వలస పోయే పరిస్థితి వస్తోంది. ఈ విషయం వారికి తెలియజెప్పాం.

యాత్రీకులు గమనించిన ఒక ప్రత్యేక విషయం ఏమిటంటే పంట నూర్పిళ్ళ తర్వాత పొలంలో అల్లం లాంటి ఇతర పంటలు వేయటం కొరకు భూమిని తయారు చేయటానికి అందులోని కలుపు మొక్కల నివారణకు రసాయనాలు వాడుతున్నారు. సిక్కిం రాష్ట్రం దేశంలో మొట్టమొదటి సేంద్రియ వ్యవసాయ రాష్ట్రంగా ప్రకటించు కున్నా, దగ్గరగానే వున్న త్రిపుర ఈ విషయం ఆలోచించడం లేదు.

రకరకాల ఇళ్ళు కట్టుకున్నా ఇంటిపై నుండి జారే నీటిని సమీకరించుకోవటానికి తగిన ఏర్పాట్లు చేసుకోవటం లేదు. నీటియెద్దడి ఎక్కువున్న ప్రాంతంలో అటువంటి పని తప్పనిసరి కదా! అదే వారికి తెలియజేశాం. ఈ యాత్రలో యాత్రీకులకి బాగా నచ్చిన విషయం పూర్వ కాలం నుండి మూలికా వైద్యులు తమ వైద్య విధానాలను గ్రంథస్తం చేసి వుంచటం. భవిష్యత్ తరాలకి ఈ విద్యను అందజేయటానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మేమీపని చేస్తున్నామని చెప్పారు. సాంప్రదాయ జ్ఞానాన్ని పరిరక్షించటంలో ఇంతకన్నా ఉత్తమమైన మార్గం ఉన్నదా?

యాత్రలో భాగంగా చిన్న పిల్లలని మీ ఆలోచనలని

**నీవు క్రితంసారి చేసిన తప్పే నీకు మంచి పాఠం నేర్పుతుంది.**

చెప్పండి అని అడిగినప్పుడు 'తున్నబ్ జాయ్ త్రిపుర' అనే ఒక పిల్లవాడు చెప్పిన ఆలోచన ఏమిటంటే ....."మాకిక్కడ వర్షాలు ఎక్కువ, పిల్లలు బడికి వెళ్ళడం కష్టం. అంధుకని ఒక పొడుగాటి గొడుగు ముందు ఒకడు, వెనకొకడు పట్టుకొని నడుస్తుంటే, ఒక నలుగురైదుగురు పిల్లలు స్కూలుకి వెళ్ళిపోవచ్చు కదా" అన్నాడు. భలేగా ఉందికదా ఈ ఆలోచన! శోధయాత్రీకులను ఆహ్లాద పర్చటానికి చాలా ప్రాంతాల్లో సాంప్రదాయ పాటలు, నృత్యాలు ఏర్పాటు చేసి కనువిందు చేశారు. అక్కడ కూడా కొన్ని సందర్భాలలో 'డిష్ టీవీ' ప్రభావం వలన వారి నృత్యాలలో ఆధునిక నృత్యాలు, రాగాలు రావటం కన్పించింది. తప్పేం లేదు కానీ, ఆధునికత పేరుతో మన సాంప్రదాయ పద్ధతులని విస్మరించ కూడదు. వంటల పోటీలు ఏర్పాటు చేసినపుడు ఎన్నో రకాల సహజంగా లభించే దుంపలు (ప్రత్యేకంగా పండించాల్సిన అవసరం లేనివి), ఆకులతో రకరకాల వంటలు చేసి రుచి చూపించటమే కాక, వాటి పౌష్ఠిక విలువల గురించి వివరించారు. వారి చేనేత వస్త్రాలలో సనాతన పద్ధతులు మార్చకుండానే ఆధునిక డిజైన్లు చొప్పించే అవకాశం ఎంతో వుంది.

'చక్మాలు' ఆర్థికంగా పేదవారేమో కాని, మానసికంగా ధైర్యవంతులు. భౌగోళికంగా వాతావరణ పరంగా వారికున్న ఇబ్బందులను పట్టుదలతో, ఉత్సాహంగా అధిగమిస్తూనే తమ జాతియొక్క అస్థిత్వాన్ని కాపాడుకుంటు న్నారు. వారికి వారి సాంప్రదాయం మీద గౌరవం ఎక్కువ అందుకే వేసవి కాలం బళ్ళల్లో ప్రత్యేకించి పిల్లలకి సాంప్రదాయం గురించి వివరిస్తారు.

'చెక్మాలు' చాలా ఓర్పు గలవారు. ఆ ప్రాంతంలో



వారు ఎన్నో సంవత్సరాలు ఆర్థిక, రాజకీయ స్పర్థలు, ఉద్యమాలు చూశారు. అయినా తమ ఉనికిని కోల్పోలేదు. తమ ప్రాంతంలో తమకున్న వనరులతో ఒక జీవన శైలిని ఏర్పాటు చేసుకుంటున్న వారికి బైటి ప్రపంచాన్ని పరిచయం చేయటం అంత సులభమైన విషయం కాదు. అయినా వారి జీవన విధానానికి ఇబ్బంది కలగకుండా, పెద్ద మార్పులు లేకుండా వారి అభివృద్ధికి హనీబీ కొన్ని చర్యలు చేపట్టింది. మిజోరాం నుండి వెదురును కత్తిరించే యంత్రము, హర్యానా నుండి పళ్ళను ప్రాసెస్ చేసే యంత్రము అందజేయడం జరిగింది. వీటితోపాటు ఆ ప్రాంతంలో విరివిగా వాడకంలో వున్న సైకిలు ఆధారిత వ్యవసాయ పరికరాలను దృష్టిలో వుంచుకొని చేతితో, కాలితో తిప్పే నీటి పంపులను అందజేయడం జరిగింది. ఈ చర్యలతో బైటి ప్రపంచాన్ని వారికి చవిచూపి, వారికిది మేలు చేస్తుందన్న నమ్మకం కుదరినప్పుడు ఈ చర్యలను ఇలాగే కొనసాగించవచ్చు.

రంగుల హరివిల్లుపై వారి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్న పట్టుదలతో వున్న ఈ ప్రాంత వాసుల మధ్య, నడక భారమంతా మర్చిపోయి అనేక కొత్త విషయాలు తెలుసుకున్నామన్న ఆనందంతో మా శోధయాత్ర ముగిసింది. ●

## శతాయుష్మాన్ భవ !

"దీర్ఘాయుష్మాన్ భవ" అని కాని లేదా, "శతాయుష్మాన్ భవ" అని కాని పెద్దలు దీవిస్తారు. కాని మనం నూరేళ్ళ వృద్ధులను నిజంగానే గౌరవిస్తున్నామా?! వారితో కాలం గడుపుతున్నామా? వారి జీవన ప్రయాణంలోని ఒడిదుడుకులను, అనుభవాలను చర్చించి, ఆ జ్ఞాన సేకరణ చేస్తున్నామా? మీ ఊళ్ళో 90 సంవత్సరాల పైబడిన వృద్ధులు తప్పకుండా ఉంటారు. వారితో కాసేపు ముచ్చటించి, వారనుండి సాధ్యమైనన్ని వివరాలు సేకరించి మాకు పంపండి. **"ఒక వృద్ధుడు చనిపోతే ఒక గ్రంథాలయం కాలిపోయినంత"** అని గుర్తించి వారి జ్ఞానాన్ని మాతో పంచుకోండి. అవి భవిష్యత్ తరాలకు గుర్తుంటాయి. మంచి చేస్తాయేమో?! వీలైతే వారి ఫోటో కూడా పంపండి. 'పల్లెసృజన'లో ప్రచురిస్తాం. – ఎడిటర్

**మీ సంతకం ఎప్పుడు మీ ఆటోగ్రాఫ్‌గా మారుతుందో, అప్పుడే మీ జీవితం సార్థకమైనట్లు.**

# నిజమైన 'రైతునేస్తం' సయ్యద్ సుభాని



## అన్ని రకాలపంటలకు అనువైన స్ప్రేయర్లు

'బూమ్ స్ప్రేయర్' ఇన్నోవేటర్ సుభాని సోదరుల (సుభాని, చిన్న సుభాని) గురించి 'పల్లెసృజన' పాఠకులకు 2009లోనే పరిచయం చేశామన్న సంగతి గుర్తుండే వుంటుంది. ఈయనను రైతులు అంత సులభంగా మర్చిపోరు. గుంటూరు జిల్లా, నాగభైరు వారి పాలెం గ్రామవాసి సుభాని సోదరులు నాటినుండి నేటివరకు తాను నమ్మిన స్ప్రేయర్‌ల తయారీనే తన జీవనాధారంగా చేసుకోవటమే కాక, రైతాంగానికి అవసరమైన, అనువైన ఎన్నో రకాల స్ప్రేయర్లను తయారు చేసి 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో పేరు కూడా సంపాదించుకున్న సంగతి పాఠకులకు విదితమే.

రైతు కొరకే తన సృజనాత్మకతకు పదును పెట్టుకుంటూ దినదిన ప్రవర్థమానంగా ఎదుగుతున్న సుభాని సోదరులకి ఇటీవల 'రైతునేస్తం' వ్యవసాయ మాసపత్రిక వారు 2016 సంవత్సరానికి గాను ఉత్తమ రైతు ఇన్నోవేటర్‌గా గుర్తించి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీష్ రావుల చేతులమీదుగా సత్కరించటం కూడా జరిగింది.

మామూలు డబ్బా స్ప్రేయర్లు రిపేరి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న సుభాని సోదరులలోని సృజనాత్మకను 'పల్లెసృజన' పరిచయం చేసి ఆరేళ్ళక్రితం వెలుగులోకి తెచ్చిన నాటినుండి తమ జీవన ప్రస్థానం నేడు ఎన్నో రకాల స్ప్రేయర్లను తయారు చేసి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం వరకు వెళ్ళింది. వీరి ఎదుగుదల 'పల్లెసృజన'కు ఒక మంచి ఇన్నోవేటర్‌ను పరిచయం చేశామన్న తృప్తి మిగిల్చింది.

సుభాని తన ఆలోచనను అంతటితో ఆపకుండా స్ప్రేయర్ల తయారీలో మరెన్నో అడుగులు ముందకు వేసి, కూలీల ఖర్చులను తగ్గించటంతో వీరు రైతాంగానికి మరింత దగ్గరయ్యారు. వీరు ఇటీవల తయారు చేసిన రెండు రకాల స్ప్రేయర్లు ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రైతాంగాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వాటి గురించిన వివరాలకు

**నేను 'హ్యాండ్‌సమ్'గా వుండే వ్యక్తిని కాదు కానీ, అవసరమున్న 'సమ్' పీపుల్‌కి నా 'హ్యాండ్' ఇవ్వగలను.**



చేయాలంంటే నాజిల్‌ను ఒక చేత పట్టుకుని అటూ ఇటూ త్రిప్పుతూ పిచికారి చేస్తామన్న విషయం అందరికీ తెలిసిందే. అలా పిచికారి చేసే విధానం దాదాపుగా కార్లు, ఇతర వాహనాల అద్దాలపై వర్షపు నీటిని తుడిచేందుకు వినియోగించే వైపర్ల పనితీరును పోలి వుంటుంది అన్న విషయాన్ని గమనించిన సుభాని సోదరులు ఈ 'వైపర్'లనే తన స్ప్రేయర్ కు అనుసంధానం చేస్తే బావుంటుంది కదా! అని ఆలోచించారు. ఆలోచన తోచిందే తడవుగా మార్కెట్లో లభించే కొన్ని రకాల స్ప్రేయర్ల పని తీరును, తాను తయారు చేసిన బూమ్ స్ప్రేయర్ పనితీరును అనుసంధానం చేసి సరికొత్త 'వైపర్ స్ప్రేయర్'ను తయారు చేశారు.

దీన్ని తయారు చేయటం ద్వారా తాను గతంలో రైతులకు అందించి, 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించుకున్న తమ "బూమ్ స్ప్రేయర్"కు తామే మెరుగులు దిద్ది "బూమ్ వైపర్ స్ప్రేయర్"ను తయారు చేసి ఎంతోమందిచేత 'శభాష్' అనిపించు కుంటున్నారు ఈసోదరులు. ఇది ట్రాక్టర్ అనుసందానిత స్ప్రేయర్.

**"బూమ్ వైపర్ స్ప్రేయర్" ప్రత్యేకతలు :**

1. దాదాపు 70 అడుగుల వెడల్పులో మందును పిచికారి చేస్తుంది. అందువల్ల మందు పిచికారిలో పంట నష్టం 3 నుంచి 5 శాతం మాత్రమే (ట్రాక్టర్ తిరిగే స్థలం) వుంటుంది.
2. ఒక హెక్టారు పొలంలో పిచికారి చేయటానికి పట్టే సమయం కేవలం 3 నిమిషాలు మాత్రమే !
3. ఇది పని చేయటానికి కేవలం ట్రాక్టర్ డ్రైవర్ మాత్రమే



పాఠకులకు అందిస్తున్నాము.

వ్యవసాయాన్ని సేంద్రియం వైపుకు దారి మళ్ళించాలని ప్రభుత్వంతో పాటు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు తమ శాయశక్తులా కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సేంద్రియ వ్యవసాయంలో ప్రధానంగా వినియోగించేది 'జీవామృతం' అన్న విషయం రైతాంగానికి బాగా తెలుసు. దాన్ని ఎలా తయారు చేసుకోవాలి, ఎలా పైరుకు అందించాలి అన్న విషయాలు తెలుసు కాని, దాన్ని పైరుపై స్ప్రే చేయగలిగే స్ప్రేయర్లు మాత్రం మార్కెట్లో లభించటం లేదు. అందువల్ల మొక్కలపై కల్లాపి లాగా చల్లటం ద్వారానే జీవామృతాన్ని అందిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించి జీవామృతాన్ని పిచికారి చేయగలిగే ఒక మంచి స్ప్రేయర్‌ను తయారు చేయమని ఇటీవల 'పల్లెసృజన' సుభానిని కోరగా, ఆ మాటను సవాలుగా స్వీకరించిన సుభాని సోదరులు అతి కొద్ది సమయంలోనే జీవామృతం పిచికారి చేయగలిగే రెండు రకాల స్ప్రేయర్లను తయారు చేసి తన సృజనాత్మకతకు తిరుగు లేదని మరోసారి రుజువు చేసుకున్నారు. ఆ రెండు రకాల స్ప్రేయర్లను గురించిన వివరాల్లోకి వెళదాం.....

**1. ట్రాక్టర్ అనుసంధానిత "బూమ్ వైపర్ స్ప్రేయర్" :**

పొలంలో పురుగు మందులను పిచికారి

ఒకరిని ఓడించడం చాలా సులువు, మరొకర్ని గెలుచుకోవటమే చాలా కష్టం.

అవసరం. అందువల్ల కూలీల ఖర్చు మిగల్చటంలో దీనికి సాటి మరొకటి లేదు.

4. జీవామృతం పిచికారి చేయాలనుకున్నప్పుడు కేవలం నాజిళ్ళను మార్చితే సరిపోతుంది. జీవామృతం కొరకు పనిచేసే నాజిళ్ళను, వాటికి అనువైన ఫిల్టర్లను కూడా అదనంగా సరఫరా చేస్తారు.

5. పంటనుబట్టి స్ప్రేయర్ ఎత్తును మార్చుకునే సదుపాయం.

6. పిచికారి చేసే పొలం అవసరాన్ని బట్టి 500 నుండి 5000 లీటర్ల వరకు ట్యాంకును ఏర్పాటు చేసుకోవచ్చు.

7. పిచికారి చేసేటప్పుడు పనిచేసే 'వైపర్'లు 'సోలార్' ప్యానల్ ద్వారా పని చేస్తాయి. మిగతా పంపింగ్ సిస్టం అంతా ట్రాక్టర్‌కు అనుసంధానించబడి వుంటుంది.

8. పిచికారి వెనుకవైపు నుండి జరుగుతుంది కనుక ట్రాక్టరు డ్రైవర్ నిరపాయకరంగా పొలంలో పురుగు మందును పిచికారి చేయవచ్చు.

9. దీని విలువ రూ. 50.000/–లు.

ట్రాక్టర్ అనుసంధానమైన ఈ స్ప్రేయర్ ఇప్పటికే ఎంతోమంది రైతాంగం చేత మన్ననలు పొందటంతో పాటు తాము తయారు చేయించుకునేందుకు ఇప్పటికే ఆర్డర్లు ఇవ్వటం జరుగుతోంది. ఆర్డరు ఇచ్చిన 15 రోజుల్లో ఈ పరికరం రైతుకు అందజేయ బడుతుంది అంటున్నారు సుభాని సోదరులు.

ఈ స్ప్రేయర్ కేవలం ట్రాక్టర్‌పైన మాత్రమే పని చేస్తుంది అని ఆలోచించి, దీనికి ప్రత్యామ్నాయంగా చిన్న, సన్నకారు రైతాంగం కొరకు కూడా ఒక స్ప్రేయర్‌ను తయారు చేశారు. అది మినీ టిల్లర్‌తో సహా పనిచేసే స్ప్రేయర్. దీన్ని





సాధారణ వ్యవసాయదారులు కొనుగోలు చేసుకుని, తమ పొలంలో సేద్యం పనులతో పాటు పురుగు మందులను కూడా పిచికారి చేసుకోవచ్చు.

**మినీ టిల్లర్ కమ్ స్ప్రేయర్ వివరాలు :**

1. ఈ యంత్రం 7.5 హార్స్‌పవర్ సామర్థ్యం గల పాత డీజిల్ ఇంజన్ సహాయంతో పని చేస్తుంది.

2. టిల్లర్ వెడల్పు 18 నుండి 24 అంగుళాల వెడల్పులో (అడ్జస్టబుల్) పని చేస్తుంది.

3. టిల్లర్‌తో పాటు పురుగు మందును కూడా పిచికారి చేసుకోచవచ్చు.

4. రెండు పనులు ఒకే వ్యక్తి చేసుకోవచ్చు.

5. చదును పంట పొలాల్లో 20 అడుగుల వెడల్పులో మందును పిచికారి చేస్తుంది.

6. ఒక గంటలో దాదాపు ఒక హెక్టారు పొలానికి పిచికారి చేసుకోచవచ్చు.

7. దీనిపై 100 లీటర్ల పురుగు మందు ట్యాంకును అమర్చుకునే సదుపాయం ఉంటుంది.

8. దీనికి గల బ్యాటరీని ఒక రాత్రి ఛార్జింగ్ చేసుకున్నట్లయితే దాదాపు 8 గంటలు స్ప్రే చేసుకోచవచ్చు.

9. రోజుకు 4 ఎకరాలు టిల్లింగ్ చేసుకోచవచ్చు, 15 నుండి 20 ఎకరాలలో స్ప్రే చేసుకోవచ్చు.

10. పండ్ల తోటల్లో చెట్ల మొదళ్ళ వద్ద జీవామృతం పోయటానికి రోజుకు 5 నుండి 7 ఎకరాల పొలంలో పని చేసుకోచవచ్చు.

11. దీని ఖరీదు రూ. 38,000/–లు.

**కావలసిన వారు 'పల్లెసృజన' కార్యాలయాన్ని లేదా ఇన్నోవేటర్**

**అందరికీ సమానమైన ప్రతిభ ఉండకపోవచ్చు కానీ ప్రతిభను పెంచుకునే అవకాశాలు అందరికీ సమానమే.**

# ఇతర రాష్ట్రాల పల్లెకబుర్లు

### ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పల్లె కబుర్లు

**27101**

**పశువులలో విరేచనాలకు సాంప్రదాయ వైద్యం :**

పశువులు అవి తినే ఆహారాన్ని బట్టి విరేచనాలు రావటం సాధారణం అయితే ఈ విరేచనాలు వేసవి కాలం కాస్త ఎక్కువగా ఉంటాయి. ఒరిస్సా రాష్ట్రంలోని 'నౌపాడ' జిల్లాలో గల రైతులు దీనికి ఒక సాంప్రదాయమైన పద్ధతిని ఉపయోగిస్తుంటారు. దానిని 'శిబ్ నారాయణ్ కౌతా, దీవాన్ ముండా పన్వత్' అనే రైతులు మన దృష్టికి తీసుకు వస్తున్నారు. ఈ పద్ధతిలో తమలపాకులు, అల్లము, తినే కర్పూరములను ఉపయోగిస్తారు. శిబ్ నారాయణ్ తాను నాలుగు తమలపాకులు, 50 నుండి 100 గ్రా. అల్లము, తినే కర్పూరము 32 బిళ్ళలను కలిపి మెత్తగా నూరి పశువుకి రోజుకు మూడుసార్ల చొప్పున మూడు రోజులపాటు తినిపిస్తున్నానని, దీనివల్ల మంచి గుణం కన్పిస్తుందని అన్నారు.

**27102**

**రసాయనాలు వాడకుండా గొర్రెలకు సోకే పేలు, పిరుదులను తీసివేసే పద్ధతి :**


గొర్రెలకి పేలు, పిరుదులు సోకడం సహజం. వాటిని తీసివేయటానికి నానా రకాల క్రిమి సంహారకాలు వాడటంకన్నా, సులభమైన పద్ధతి ఉందని అంటున్నారు 'కుర్ధా' జిల్లాకు చెందిన 'చిత్రసేన్ మంగరాజ్' తెలియజేస్తున్నారు.

అతనివద్ద 65 గొర్రెలు ఉన్నాయి. వాటికి పట్టిన పేలు, పిరుదులను తొలగించేందుకు రాత్రిపూట గొర్రెల షెడ్డులో నాలుగైదు బాతులను గొర్రెలతో పాటు వదిలేస్తాడు. అవి రాత్రంతా గొర్రెలను పట్టి పీడిస్తున్న పేలు, పిరుదులను చంపుకుని తింటాయి. రసాయనాలకన్నా ఇలాంటి సహజ శత్రువులను ఏర్పాటు చేయటం చాలా మంచిది అంటాడు. దీనికి ఎటువంటి ఖర్చు కూడా లేదు.

**27103**

**ఎద్దుల మెడపై నొప్పి నివారణకు వైద్యం :**

సాధారణంగా ఎద్దులు పని చేస్తున్నప్పుడు మెడపైనున్న కాడిమాను సరియైనది కాకపోయినా, దాన్ని బిగుతుగా కట్టక పోయినా ఎద్దు మెడపై పుండు ఏర్పడటం కాని, నొప్పి రావటం జరుగుతూ వుంటుంది. అవి చెప్పలేవు కాని, రైతు దాని మెడపైన నొప్పిని సులభంగా గుర్తించ గలడు. ఆ నొప్పిని భరించలేక ఎద్దు డీలా పడిపోయి, నీరసించి పోతుంది. ఒడిస్సా రాష్ట్రం లోని 'నౌపాడ' జిల్లా





మీ ప్రమేయం లేకుండా మీరు ఏదీ సాధించలేరు. మీ ప్రమేయమే ఉంటే ఎప్పటికీ ఓడిపోలేరు.

హరిపూర్ గ్రామానికి చెందిన 'జగన్నాథ్ మాజీ' అనే రైతు ఇటువంటి పరిస్థితుల్లో పశువుల మెడ నొప్పి నివారణకు తాను స్వంతంగా ప్రయోగిస్తున్న వైద్య విధానం గురించి తెలియజేస్తున్నాడు.

బూషిగ చెట్టు బెరడు 200 గ్రా. తీసుకుని, కొద్దిగా నీరు కలిపి లేపనం నూరాలి. లేపనాన్ని కొద్దిగా వేడి చేసి, ఎద్దు మెడపై సాయంత్రం పూట మూడు రోజుల పాటు బాగా పట్టించినట్లయితే మెడనొప్పి తగ్గిపోతుంది అంటున్నారు. తాము గత రెండు సంవత్సరాలుగా ఈ వైద్యాన్ని ఎన్నో పశువులపై ప్రయోగించానని, మంచి ఫలితాలు వచ్చాయని అంటున్నారు.

తమిళనాడు రాష్ట్రానికి చెందిన పల్లె కబుర్లు

**27104**

**పశువుల గాయాలకు మందు :**

తమిళనాడు లోని సేలం జిల్లాకు చెందిన ఇదయ్‌పాడు తాలూకా, మోలపాపిరాయ్ గ్రామానికి చెందిన 45 సంవత్సరాల పార్వతి అనే మహిళ తాను కేవలం 7వ తరగతి వరకు చదువుకున్నా, పశు వైద్యానికి పనికి వచ్చే అనేక సాంప్రదాయ వైద్య పద్ధతులను నేర్చుకుంది. అందులో ఒకటి, తాను తరచుగా వాడేది పశువుల గాయాలకు వాడే మందు. ఆమె గుప్పెడు ఉసిరి చెట్టు ఆకులను మెత్తగా నూరి, పశువుకు గాయమైన చోట రెండు మూడు రోజుల పాటు వరుసగా లేపనంలా పూస్తే మంచి గుణం కన్పిస్తుందని చెపుతోంది.



**27108**

**పశువులు మబ్బుగా వుండి, ఆహారం తీసుకోక పోనప్పుడు :**

తమిళనాడులోని సేలం జిల్లా, మెట్టూర్ తాలూకా, పుదుర్కడ్ గ్రామానికి చెందిన 'కుప్పుస్వామి' అనే వ్యక్తి తనవద్ద వున్న పశువులకి విరోచనాలను (పుర్రు పోసుకోవడాన్ని) అరికట్టడానికి తానే స్వంతంగా తయారు



చేసుకున్న ఒక మిశ్రమాన్ని వాడుతూ వుంటాడు. దీన్ని తయారు చేయటానికి అతను గురివింద చెట్టు ఆకులు కొన్నింటిని, నీలజమ్మి ఆకులు కొన్నింటిని, కొన్ని మిరియాలు, వెల్లుల్లి బెంగుళూరు మిర్చి (కాప్సికం) లను తీసుకుని వాటన్నిటికి కలిపి మెత్తగా నూరి అందులో కొద్దిగా వేడి నీరు కలిపి పశువు ముక్కులో రెండు మూడు చుక్కలు వేస్తాడు. దీంతో పశువు ఆకలి పెరిగి, చురుగ్గా తయారవుతుంది.

**పశువులలో పొట్ట ఉబ్బరంగా ఉన్నప్పుడు....**

అతను కొద్దిగా ఇంగువ, వెల్లుల్లి, మిరియాలను

**మీరు మీ కర్తవ్యానికి సెల్యూట్ చేస్తే ఇంకెవరికీ సెల్యూట్ చెయ్యవలసిన అవసరం లేదు.**
**కానీ మీరు మీ కర్తవ్యాన్ని పొల్యూట్ చేస్తే అందరికీ సెల్యూట్ చెయ్యాల్సి వస్తుంది.**



కలిపి మెత్తగా నూరి, ముద్దగా చేసి పశువుచేత తినిపిస్తాడు. కొద్దిసేపటికే ఉబ్బరం తగ్గి పశువుకు స్వాంతన చేకూరుతుంది.

**పశువులలో దయేరియా (పుర్రు పోసుకోవటం) నివారణకు...**

ఈ వ్యాధి నివారణకు ఉల్లి కోడులను, పెరుగుతో కలిపి మెత్తగా నూరి పశువుచేత తినిపిస్తే మంచి ఫలితం ఉంటుంది అంటాడు కుప్పుస్వామి. తాను ఈ పద్ధతులను చాలా సంవత్సరాలుగా వాడుతున్నానని, మంచి ఫలితాలు ఉంటాయని అంటున్నాడు. ●


**పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి - 'పల్లెసృజన'ను బహూకరించండి!**

## మీవాళ్ళకు మీరిచ్చే అత్యుత్తమ బహుమతి 'పల్లెసృజన'

- మీ నాన్నగారి పుట్టినరోజు
- మీ స్నేహితుడి పెళ్ళి
- మీ సహోద్యోగి రిటైర్మెంట్
- మీ పిల్లలు ఫస్ట్ క్లాస్‌లో పాసైతే

పెళ్ళైనా, పండగైనా, స్కూలు,కళాశాలల్లో చేరినా.... సందర్భం ఏదైనా ఆచారం, సాంప్రదాయం ప్రకారం ప్రతి సందర్భంలో ఓ బహుమతి ఇస్తూ వుంటారు. దానికెంత ఖర్చు చేయాలి? అసలు బహుమతి ఏమివ్వాలి? అన్నవి ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటారు.

❀ ఇచ్చిన బహుమతి ఆ సందర్భంలోనే ఆనందాన్ని పంచేదిగా కాకుండా

❀ అందరూ ఇచ్చిన దానికన్నా భిన్నంగా....

❀ జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పంచేది, పెంచేదిగా ఉండాలంటే.....?

ఇచ్చిన వారికే కాక, తీసుకున్న వారితో పాటు, నలుగురికీ పనికి వచ్చే విధంగా ఉండాలి. మీరో పదిమంది మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'పల్లెసృజన' పత్రికను 'బహుమతి'గా ఇవ్వాలంటే, వారి, పేరు, చిరునామా వ్రాసి, రూ. **800** పంపితే మీరు పంపిన చిరునామాకు మీ బహుమతిగా, మీ పేరున **5** సంవత్సరాల పాటు 'పల్లెసృజన' పత్రికను పంపినట్లవుతుంది. ప్రతి సంచిక వచ్చినప్పుడల్లా బహుమతి తీసుకున్న వారు మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటారు.

**అవును....**

'పల్లెసృజన' పత్రిక మన పల్లెల్లో మారుమూల ప్రాంతాల్లో దాగివున్న విజ్ఞాన సంపదను వెలికి తీసి, ప్రస్తుత నవ సమాజానికి ఉపయోగపడే విధంగా చేయటానికి పాటు పడుతుంది.

మీరు బహుమతి ఇవ్వదలచుకున్న ప్రతి సందర్భంలో తడుముకోవలసిన అవసరం లేకుండా, ఇవ్వదలచుకున్న వారి పేరు, పూర్తి చిరునామా, ఎంతమందికి ఇవ్వాలనుకున్నారో వారి పేరున రూ. **200/-** పంపితే మీ తరుపున వారికి ఒక సంవత్సరం పాటు 'పల్లెసృజన' పత్రికను పంపుతాం. - ఎడిటర్

**మీ చందాలు పంపవలసిన చిరునామా, బ్యాంక్ అకౌంటు వివరాలు ఈ పుస్తకం వెనక కవరు పేజిలో ఉన్నాయి.**


కేవలం విజయగాథలు చదివితే వివరాలు మాత్రమే తెలుస్తాయి. అదే అపజయాల కథలు చదివితే విజయాలకి మార్గం దొరుకుతుంది.

# ప్రకృతి వైద్యం - సాంప్రదాయ వైద్యం

ఈ సంచికలో ప్రచురించిన ప్రకృతి వైద్యం - సాంప్రదాయ వైద్యం చిట్కాలను అందించినవారు : **ఉమా మహేశ్వర రావు మణుగూరు, ఖమ్మం జిల్లా. ఫోన్ : 94402 86854.**

**శ్రీఖండం :** మనదేశం ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి, ఆధ్యాత్మిక చింతనకు పుట్టినిల్లు. 'శ్రీ' అనగా సంపద, 'ఖండం' అనగా మొక్క 'సంపద' అంటే మొక్క భాగము అని అందరికీ తెలిసిన విషయమే. మనది ఉష్ణ ప్రాంతము. ఉష్ణాధిక్యత వల్ల బాల్యమునుండి పలు రుగ్మతలకు లోనవుతున్నాము. వీటిని నివారించుటకు ప్రతి శుభకార్యమునందును, బాల్యము నుండి వివాహము, అంతిమ యాత్ర వరకు అన్ని సంస్కారములకు మంచి గంధం ఉపయోగించుట మన సాంప్రదాయమై యున్నది.

శ్రీఖండంను ఆయా ప్రాంతాలలో చందనం, మంచి గంధం అని వాడుక పదాలలో పిలుస్తారు.

**శ్రీఖండం ఉపయోగాలు:**

**009.** నవరంధ్రాలలో ఎక్కడ రక్తస్రావము జరిగినా 25 గ్రాముల గంధం చెక్కను పొడిచేసి ఉదయం అరచెంచా, సాయంత్రం అరచెంచా మోతాదు పొడిని మంచినీటితో కాని, నెయ్యితోగాని, తేనెతోగాని సేవించాలి.

**010.** చర్మవ్యాధులు, మొటిమలు, వేడి పొక్కులకు పైపూతగా గంధం వాడవచ్చును.

**011.** బలహీనంగా ఉన్నవారు చందన తైలాన్ని 2 చుక్కలు చక్రకేళి అరటిపండు ముక్కతో కలిపి తీసుకుంటే 12 రోజుల్లో ఫలితం ఉంటుంది.

**012.** స్త్రీలలో వచ్చే తెల్లబట్ట, ఎర్రబట్ట వ్యాధులకు చందన చూర్ణం, పటిక బెల్లం చూర్ణంతో సమభాగాలుగా కలిపి నేతితో ఉదయం, సాయంత్రం ఒక చెంచా చొప్పున 15 రోజులపాటు సేవించాలి.



**013.** జబ్బుపేరు తెలియక అంతుచిక్కని వ్యాధులకు మంచి మందు గంధం, అశ్వగంధ చూర్ణాలు సమభాగాలుగా తీసుకొని ఉదయం, సాయంత్రం అరచెంచా మోతాదుగా రోజుకు రెండుసార్లు అరగ్లాసు పాలతో కలిపి తీసుకుంటే సర్వరోగ నివారిణిగా పనిచేస్తుంది.

**ఇంట్లో సులువుగా చేసుకునే చిట్కాలు:**

**014. అల్సర్ :** అల్లం, బెల్లం, నల్లనువ్వులు మూడింటిని సమభాగాలుగా తీసుకొని రోజుకు రెండుసార్లు అరచెంచా మోతాదుగా 40 రోజులు తీసుకోవాలి.

**015. మంచి కంటిచూపుకు :** ఎండు ఖర్జూరంలోని గింజను అరగదీసి గంధాన్ని కంట్లో కాటుకలాగా 16 రోజులు పెట్టుకోవాలి.

**016. ముక్కుకు సంబంధించిన అలర్జీ :** వెల్లుల్లిపాయ 8 రెబ్బలు, 100 గ్రా. కొబ్బరినూనెలో వేసి మరిగించిన నూనెను రోజూ బొట్టు పెట్టుకోవాలి.

**017. కంఠానికి సంబంధించిన జబ్బులకు :** ఎండు అంజీర్ పండ్లను రోజూ రెండుసార్లు 15 రోజులపాటు తిని పుక్కిలించాలి.

**018. తలనొప్పి, తల పట్టినట్లున్నా :** ములక్కాయలు కాని, కుంకుకుడుకాయలుగాని, శొంఠి గాని పగలగొట్టి వాసన చూడాలి.

**019. జలుబు, ముక్కు కారడం :** పంచదార, పెనంమీద వేసి వేడి చేసి పొగను వాసన చూస్తే జలుబు తగ్గుతుంది.

**020. ముసలి ఛాయలు రాకుండా:** భోజనం తరువాత మజ్జిగ, రాత్రిపూట పాలు, భోజనానికి ముందు కాళ్ళు కడుక్కునే వారికి ముసలి ఛాయలు సాధారణంగా రావు.

**021. జీర్ణ శక్తి :** బాదం ఆకులో భోజనం జీర్ణశక్తి, మర్రి ఆకులో భోజనం పుట్టుకతో వచ్చే జననలోపాలను సరిదిద్దుతుంది.

**022. చక్కటి నిద్రకు :** గోరింటాకును ఒకమూట కట్టి, తలక్రింద పెట్టుకొని పడుకోవాలి.

**023. ధనియాలు వాటి సుగుణాలు :** ఆరోగ్యరీత్యా ధనియాలు మనకు మంచి మేలు చేస్తాయి. ధనియాలు తీపి, వగరు,

కమ్మని రుచితో ఒకవిధమైన సువాసన కలిగి వుంటాయి. తల తిరుగుడు, జీర్ణకోశ వ్యాధులలో అతివేడి, మూత్ర సంబంధిత వ్యాధులను నివారించే శక్తి కలవి. ధనియాలు చల్లితే కొత్తిమీర మొలుస్తుంది. ఇదికూడా ఔషధంగా ఉపయోగ పడుతుంది. ధనియాలు, జీలకర్ర సమభాగాలుగా తీసుకుని పొడి చేసి గ్లాసు నీళ్ళలో ఒక చెంచా పొడిని మరిగించి త్రాగితే సర్వరోగ నివారిణిగా పనిచేస్తుంది.

**024. వెల్లుల్లి :** సహజసిద్ధమైన యాంటీ సెప్టిక్ వెల్లుల్లి. కొద్దిగా వేడి చేసే గుణం దీనికుంది. కఫం, శ్లేష్మం, వాతం ఎక్కువగా వున్న వ్యాధులలో దీని ఉపయోగం ఎక్కువ.

వెల్లుల్లి, తెలకపిండి, బొప్పాయి కాయ వంటివి కూరలలో వేసుకొని తింటే బాలింతలకు పాలు పడతాయి. మేక పాలతో వండి, నేతిలో దోరగా వేయించి, లేహ్యంగా చేసుకొని తింటే ధాతుపుష్టి, లైంగిక శక్తి పెరుగుతాయి.

వేడి వేడి బూడిదలో వెల్లుల్లి వుంచి (కమ్ములో పెట్టి ఉడికించి) తింటే మొలలు తగ్గుతాయి. గర్భాశయ వ్యాధులన్నింటికి మంచిది.

**025. బూడిద గుమ్మడి :** వేరును దంచి అరచెంచా పొడి వేడినీటిలో కలిపి త్రాగితే ఆయాసం తగ్గి శ్వాస ఆడుతుంది. అమీబియాసిస్ వ్యాధికి ఇది మంచి మందు. అతిమూత్రాన్ని అరికడుతుంది. ఔషధాల సైడ్ ఎఫెక్ట్సను తగ్గిస్తుంది. మధుమేహ వ్యాధిలో లైంగిక శక్తికి ఇది మంచి మందు.



బుర్ర వేటెక్కిపోయే వారికి చలువనిస్తుంది. సుఖ విరోచనకారి మూత్ర పిండాల్లో రాళ్లతో బాధపడేవారు బూడిదగుమ్మడితో ఉలవలు కలిపి వడియాలు పెట్టుకొని తింటే రాళ్ళు త్వరగా కరుగుతాయి. ఉలవచారు ఆరోగ్యానికి మంచిది. రుచిగా, శుచిగా రాళ్లను కరిగించు ఔషధంగా పనిచేస్తుంది.

**026. బాలింతల కల్పతరువు బొప్పాయి :**లివర్, స్ప్లీన్ వంటి అవయవాలలో వాపు కరగటానికి బొప్పాయి గింజలు ఎండించి పొడిచేసి అరచెంచా పొడి తేనెతో కలిపి వాడితే మంచి గుణం కనపడుతుంది.

**027. బొప్పాయి ఆకు :** రసం ఒక ఉగ్గుగిన్నెడు మోతాదుగా రోజుకు రెండుసార్లు సేవించాలి. తెల్ల రక్తకణాలు వృద్ధి చెంది జ్వరం తగ్గుముఖం పడుతుంది. దీన్ని 6 రోజులు వాడాలి.

**028. కుంకుడు :** కంకుడు కాయ చెట్టుయొక్క 10–15 ఆకులను ఒక గుడ్డలో వేసి తలకు కట్టుగా కట్టుకుంటే తలనొప్పి తగ్గిపోతుంది. లేదా కుంకుడు కాయలను నలగ గొట్టి వాటిలో కాస్త బెల్లం కలిపి వాసన చూసినా కూడా తలనొప్పి తగ్గుతుంది.

**029. మిరియాలు :** రక్తాన్ని మిరియాలు శుభ్రం చేస్తాయి. అమీబియాసిస్ వ్యాధి మిరియాలతో సమాధి. సైనస్‌కి మిరియాల పట్టు వేసుకోవచ్చు. అరికాళ్ళ మంటలకు మిరియాల లేపనం. అతిగా తినవద్దు. శొంఠి, మిరియాలు, పిప్పిళ్ళు మూడింటిని కలిపి త్రికటుకాలని అంటారు. శరీరంలో అన్ని అవయవాలమీద ఇవి పనిచేస్తాయి. సమశీతోష్ణ స్థితికి చాలా ఉపయోగం.



**030. లివర్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వంట ఇల్లే వైద్యశాల :** కాలేయం, కార్జ్యం అని పిలుస్తారు. ఆయుర్వేద వైద్యశాస్త్రంలో యకృత్ ప్లీహం అని అంటారు. మన శరీరానికి ఒక కెమికల్ లేబోరేటరీయే లివర్.

ఒక కొవ్వొత్తి లాంటిది మనకు వెలుగునిస్తూ కొవ్వొత్తి తను కరిగిపోవడం మనం చూస్తుంటాము. లివర్ ఎర్ర రక్తకణాలను తయారు చేస్తుంది. పాత కణాలను తొలగించి, గాయం అయిన వెంటనే రక్తం ధారాపాతంగా కారిపోకుండా రక్తాన్ని గడ్డకట్టేటట్లుగా చేస్తుంది. విటమిన్ 'కె'

ప్రేమించటానికి ఈ జీవితకాలం సరిపోదు. మరి ద్వేషించటానికి మనుషులకి సమయం ఎక్కడ్నించి వస్తుందో?

తయారు చేస్తుంది. మనం తినే పిండి పదార్థాలను గ్లూకోజుగా మార్చడం, గ్లూకోజు తగ్గటం వల్ల నిస్సత్తువ కలగకుండా మనల్ని కాపాడుతుంది.

ముఖ్యంగా పొగ త్రాగేవారు మద్యపానం చేసేవారు అతిగా మందులు వాడేవారు, పొగ పీల్చేవారు ఈ క్రిందివిధంగా చేస్తే మంచి ఫలితం.

1. మెంతికూర తరచూ వాడుకోవాలి. మెంతులు పేస్ట్‌లాగా చేసి అరచెంచా మోతాదుగా రెండుపూటలా తినాలి.
2. వస కొమ్ము, తేనె కలిపి వాడినా మంచి ఫలితం.
3. కంద కూర ఎక్కువగా తినాలి. గోంగూర ఉడికించి తిన్నా మంచిది.
4. అల్లం దంచి ఉప్పుతో కలిపి తిన్నా మంచి ఫలితం.

**031. గసగసాలు :** ఎక్కువగా వాడరాదు. వీటిని పరిమితంగా వాడాలి. చలువ చేస్తాయి. అమీబియాసిస్ ఉన్నవారు గసగసాల పొడి తేనెతో వాడితే మంచిది. వేయించిన పొడి గుండెకు మేలు. ధాతు పుష్టి కలుగుతుంది. శీఘ్ర స్కలనాన్ని నివారిస్తుంది. రతి సంతృప్తి కలుగుతుంది. గసగసాలను వేడిచేసి మూట కట్టి వాసన చూస్తే మంచి నిద్ర వస్తుంది.

**032. అన్నం త్వరగా జీర్ణం కావటానికి :** ధనియాలు – 100 గ్రా., జీలకర్ర – 100 గ్రా., వాము – 100 గ్రా., సోంపు – 100 గ్రా. తీసుకుని వీటన్నిటిని మిక్సి పట్టిన పొడిని అరచెంచా మోతాదులో రెండుపూటలా భోజనం తరువాత వాడాలి.

**033. జ్ఞాపకశక్తి, ఎముకలు, శరీరం పుష్టిగా ఉండటానికి :** పటికబెల్లం, అంజీర్, అక్రూట్, ఎండు ఖర్జూరం, ఎండు ద్రాక్ష, గసగసాలు వీటన్నిటిని ఒక్కొక్కటి 100 గ్రా. తీసుకుని అన్నిటికి కలిపి మిక్సీ పట్టి మెత్తగా అయ్యాక కొద్దిగా తేనె (3 చెంచాలు) కలిపి ఒక గాజు సీసాలో పెట్టి రోజులో రెండుసార్లు అరచెంచా మోతాదులో భోజనం తర్వాత తీసుకోవాలి.



స్నానంతో దేహం శుభ్రపడుతుంది. జ్ఞానంతో బుద్ధి శుభ్రపడుతుంది. దానంతో ధనం పవిత్రమౌతుంది. ప్రేమతో హృదయం నిర్మలమౌతుంది, అవమానాన్ని క్రోధాన్ని ఎదుర్కోగల ఒకే ఒక ఆయుధం చిరునవ్వు. అది సర్వరోగ నివారిణి.

అరటి ఆకులో భోజనం చేయటం వల్ల జఠరాగ్ని పెరిగి శరీర కాంతి పెరుగుతుంది.

భోజనం తర్వాత నీళ్ళు పుక్కిలించడం వలన శరీరంలో వేల గ్రంథులు ఉత్తేజం పొందుతాయి.

**034. తాంబూలం :** ఉదయం వక్కలు ఎక్కువ, మధ్యాహ్నం సున్నం ఎక్కువ, రాత్రి ఆకులెక్కువగా వాడాలి. ●

## గ్రామీణ సృజనా శక్తికి వేదిక
## పల్లెసృజన

**'పల్లెసృజన' ఒక వేదికగా ఉపయోగ పడాలంటే మీరు మీ సమస్యలను, ఆలోచనలను, జ్ఞాన సంపదను సంకోచించకుండా మాతో పంచుకోండి.**

**ఎంత చిన్న ఆలోచన అయినా సరే మేము ఆహ్వానిస్తాం. ప్రతి సంచికలో ఉత్తమ ఎంట్రీకి ఉచిత వార్షిక సభ్యత్వం ఇవ్వబడుతుంది. మీ సమస్యలను "పల్లెసృజన"లో ప్రచురిస్తాం. వాటికి పాఠకులు సమాధానాలు పంపితే వాటిని కూడా పత్రికలో ప్రచురిస్తాం.**

**మీరంతా సహకరించి ఈ గ్రామీణ సృజనా శక్తిని వెలుగుదారు వేదిక అయిన 'పల్లెసృజన'తో పంచుకుని మీ జ్ఞానం మీతోనే అంతరించి పోకుండా, దానివల్ల ఎంతోమంది రైతాంగం ఉపయోగించుకునేలా చేస్తారని ఆశిస్తున్నాం.**

**- ఎడిటర్**

**చేతకాదని ఎప్పుడూ చేతులెత్తేయకూడదు. సమస్యలు మనల్ని ఓడించనీయకూడదు.**

## స్పందన

పల్లెసృజన పత్రిక తమకు అందడం లేదని ఎంతోమంది పాఠకులు మా కార్యాలయానికి ఫోన్ల ద్వారా, ఉత్తరాలు, మెయిల్స్ ద్వారా తెలియజేస్తున్నారు. కొంతమంది పాఠకులైతే పత్రిక అందకపోతే ఈ పత్రికలో ప్రత్యేకమైన విషయాలను మేము చదవలేక పోతున్నామేమో అన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారందరికీ మా కృతజ్ఞతలు. అందరు చందాదారులకు పత్రికను పంపుతున్నాం. కానీ, పోస్టల్ శాఖ వారి వల్ల కొందరికి చేరకుంటే మాకు తెలియజేయండి. వెంటనే మరో కాపీని తప్పకుండా పంపుతాము. మీ ఆదరణకు మరోసారి మనసారా కృతజ్ఞతలు.

– ఎడిటర్

**గణేశం గారికి,**

'పల్లెసృజన' చాలా విలువగల సమాచారాన్ని మూలాధారాల నుండి సేకరించి మాకు అందిస్తున్నందుకు చాలా సంతోషం. మీరు వెలకట్టలేని సేవ చేస్తున్నారు. మీరు మానవాళికి చేస్తున్న ఉత్తమ సేవ నన్ను ఆకట్టుకున్నది. భవిష్యత్తులో మీతో కలిసి పని చేయాలన్న ఉద్దేశ్యముంది. ప్రస్తుతం మా ఇంటి మరమ్మత్తులు అవుతున్న కారణంగా పత్రికకు నేను పంపిన చందా కొంతకాలం ఆపమని కోరుతున్నాను.

**– చలసాని లక్ష్మి, హైదరాబాద్.**

**లక్ష్మిగారూ,**

'పల్లెసృజన' కార్యక్రమాలు మీకు నచ్చినందుకు చాలా సంతోషం. మేము శోధయాత్రకు వెళ్ళి సేకరించిన సమాచారాన్ని పత్రికలో మూలాధార వివరాలుగా తెలియజేస్తూ వుంటాము. మాతో కలిసి పనిచేయాలనుకున్నందుకు సంతోషం. మీకు 70 సంవత్సరాల వయస్సని, మీరు ఇంటి మరమ్మత్తుల పనిలో తీరిక లేకుండా ఉన్నారని తెలిసి కూడా మీ అనుభవము, విషయ జ్ఞానము, పునాది స్థాయి వికాసానికి తప్పకుండా తోడ్పడుతుందని మా ఆకాంక్ష. మీరు హైదరాబాద్ వచ్చినపుడు తప్పనిసరిగా 'పల్లెసృజన' కార్యాలయానికి విచ్చేయగలరు.

**– బ్రిగేడియర్ పోగుల గణేశం.**


**FORM IV**

**PALLESRUJANA R.N.I. No. APTEL 12136/01/1/2011-TC**

| | |
|---|---|
| 1. Place of publication | : Ranga Reddy Dist |
| 2. Periodicity of its publication | : Bi-Monthly |
| 3. Printer's Name | : Narendra Grafix |
| Nationality | : Indian |
| Address | : 1-1-336/53, Vivek Nagar, Chikkadpally, Hyderabad - 500 020. |
| 4. Publisher's Name | : P. Ganesham |
| Nationality | : Indian |
| Address | : P.No.102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Ranga Reddy Dist. A.P. |
| 5. Editor's Name | : P. Ganesham |
| Nationality | : Indian |
| Address | : 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad. |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | : N.A. |

I, P. GANESHAM, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date 28-4-2011

Signature of Publisher


ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం. కానీ ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానం.

# రైతులకోసం రైతులు కనిపెట్టిన సేంద్రియ క్రిమి సంహారక మందులు

## తులసి

పంటల ఎదుగుదలకు,
వైరస్ నివారణకు
సేంద్రియ మందు

కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్
9985758013




## పర్ఫెక్ట్

వరిలో సుడిదోమ
పత్తి, మిరప, ఇతర కూరగాయ
పంటలను ఆశించే రసం పీల్చే పురుగు,
తెల్లదోమ, పచ్చదోమ, పిండినల్లి
మొదలైన వాటిని
సమర్థవంతంగా నివారిస్తుంది

కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్
9985758013




## సృష్టి కృషక్

పంటల
ఎదుగుదలకు,
ఆకుముడత తెగులు
నివారణకు
సేంద్రియ మందు




## సృష్టి సుదర్శన్

పంటల
ఎదుగుదలకు,
కూరగాయల పంటలలో
పురుగుల నివారణకు
సేంద్రియ మందు



## సృష్టి సర్వత్ర

పంటల ఎదుగుదలకు,
రసం పీల్చే పురుగు
నివారణకు
సేంద్రియ మందు



## సృష్టి ప్రహార్

పంటల ఎదుగుదలకు,
పిండినల్లి
నివారణకు
సేంద్రియ మందు



## సృష్టి ప్రయాస్

పంటల ఎదుగుదలకు,
పూత రాలుట
నివారణకు
సేంద్రియ మందు




## సృష్టి శక్తి

పంటల ఎదుగుదలకు
సేంద్రియ మందు



## సృష్టి శస్త్ర

పంటల ఎదుగుదలకు,
తామర పురుగు, తెల్లదోమ,
శనగపచ్చ పురుగుల
నివారణకు సేంద్రియ మందు




## సృష్టి కె&సి

పంటల ఎదుగుదలకు,
బ్యాక్టీరియా, ఫంగస్
నివారణకు
సేంద్రియ మందు



## సృష్టి సురక్ష

పంటల ఎదుగుదలకు,
చెదల నివారణకు
సేంద్రియ మందు



## సృష్టి రక్షక్

పంటల ఎదుగుదలకు,
పత్తి పంటలో
పురుగుల నివారణకు
ంద్రియ మందు



---

పశువుల ఆరోగ్యం 'బోయ పెద్దరాజన్న' వైద్యం

## 'పొదుగువాపు' వ్యాధి మందు



ప్యాకెట్‌లోని సగం పొడిని
వేడినీటిలో కలిపి
వాచిన పొదుగుకు పట్టించాలి.
రెండురోజులు వరుసగా
పొదుగుకు పట్టించినచో
పొదుగు మామూలుగా మారి
పాలు పితకడానికి వీలవుతుంది.

మీ అభిప్రాయాలను మాకు తెలపండి

**క్రియేటివ్ మైండ్స్**

ఫోన్ : 040-ఫోన్ : 040-27111959
ఇ-మెయిల్ : creativemindsap@gmail.com

---

కావలసిన వారు
సంప్రదించవలసిన చిరునామా :

**పల్లెసృజన**
ఇంటి నెం. 67,
వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500094.
ఫోన్ : **040-27111959,**

---

పశువుల ఆరోగ్యం 'బోయ పెద్దరాజన్న' వైద్యం

## 'కుందా' వ్యాధి మందు

(నరాల బలహీనతతో కాళ్ళు చచ్చుపడిపోవడం)



2 వెల్లిపాయలు, 20 మిరియాలు పొడిలో కలిపి నూరి
వేడినీటిలో కలిపి ఒకరోజు ఉదయం మరియు సాయంత్రం
పశువుకు త్రాగించాలి.
ఈ ప్యాకెట్‌లోని మందు ఒకరోజు
పశువుకు త్రాగించడానికి ఉపయోగ పడుతుంది.

మీ అభిప్రాయాలను మాకు తెలపండి

**క్రియేటివ్ మైండ్స్**

ఫోన్ : 040-27111959
ఇ-మెయిల్ : creativemindsap@gmail.com

PALLESRUJANA Telugu Bi-monthly 20/- November-December 2016 RNI No. APTEL 12136/01/01/2011-TC

# పల్లెసృజన


## పాత సంచికలు కావాలా?


ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే














**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| సంవత్సరానికి | 200/- | 800/- |
| రెండు సంవత్సరాలకి (ఒక పాత సంచిక ఉచితం) | 350/- | 1,400/- |
| మూడు సంవత్సరాలకి (రెండు పాత సంచికలు ఉచితం) | 500/- | 2,000/- |
| ఐదు సంవత్సరాలకి (నాలుగు పాత సంచికలు ఉచితం) | 800/- | 3,200/- |

పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్: 040-27111959, సెల్: 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.

మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

**M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.**
**SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023**

Narendra Grafix, Hyd. Ph.: 81257 99904